# సంచలన వార్తా పత్రిక లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

సోమవారం • 28 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 184 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com/leaderramanamurthy/

www.twitter.com/leaderramanamurthy/


## ఫిలిప్పీన్స్‌లో బాంబు పేలుళ్లు

### 19 మంది మృతి



**మనీలా :** వరుస బాంబు పేలుళ్లతో ఫిలిప్పిన్స్‌లోని జోలో ఐలాండ్ దద్దరిల్లింది. ఆదివారం దక్షిణ ఫిలిప్పిన్, ఐలాండ్‌లోని రోమన్ కాథోలిక్ చర్చి సమీపంలో వరుస బాంబు పేలుళు సంభవించాయి. ఈ పేలుళ్ల ఘటనలో సుమారు 19 మంది మృతి చెందగా 50 మంది వరకు గాయపడ్డారని అధికారులు పేర్కొన్నారు. అప్రమత్తమైన పోలీసులు క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. ఘటన మిగతా 2లో



## తండ్రీ కొడుకులతో

# తమ్ముడు ముచ్చట్లు

**అమరావతి :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం అనేక ఆసక్తికర పరిణామాలకు వేదికగా మారింది. గవర్నర్ దంపతులు నిర్వహించిన ఎట్ హోం కార్యక్రమానికి తెలంగాణ సీఎం కేసీఆర్ - ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు - వైసీపీ అధినేత వైఎస్ జగన్ - జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ - తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఆహ్వానం పంపారు. అయితే - గవర్నర్ ఇచ్చిన తేనీటి విందుకు కేసీఆర్ - పవన్ కల్యాణ్ - తెలంగాణ కాంగ్రెస్ నేతలు హాజరుకాగా ఏపీ సీఎం చంద్రబాబు దూరంగా ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. హైదరాబాద్‌లోని రాజ్ భవన్ లో గవర్నర్ నరసింహన్ ఏర్పాటు చేసిన ఈ తేనీటి విందులో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉండే నేతలు ఆత్మీయంగా పలకరించుకున్నారు. సీఎల్పీ మాజీ నేత - సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జానారెడ్డిని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. దీంతోపాటుగా తెలంగాణ సీఎం కేసీఆర్ - జనసేన అధినేత పవన్ కల్యాణ్ మధ్య ఆసక్తికరమైన చర్చలు మిగతా 2లో

### బాబుకి చెమటలు

నరేంద్రమోడీ, కేసీఆర్, వైఎస్ జగన్ ఒక్కటయి ఆంధ్రప్రదేశ్‌పై కక్ష సాధిస్తున్నారు..' అంటూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రతిరోజూ గగ్గోలు పెడుతూనే వున్నారు. నిజానికి ఈ లిస్ట్‌లో కేసీ ఆర్ పేరు కొత్తగా వచ్చి చేరింది. ఆ స్థానంలో పవన్‌కల్యాణ్ పేరు వుండేది. పవన్‌కల్యాణ్‌తో అవసరం ఏర్పడ్డాక చంద్రబాబు, తెలివిగా.. తన ప్రత్యర్థుల లిస్ట్‌లోంచి పవన్‌ని పక్కన పెట్టి, స్నేహితుల లిస్ట్‌లో చేర్చేసి.. మోడీనీ, జగన్‌నీ, కేసీఆర్‌నీ ఒక్క గాటన కట్టేశారు. పాపం చంద్రబాబు పప్పులు ఉడికే పరిస్థితే కన్పించడంలేదు. పవన్‌కల్యాణ్ తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిశారు. కేసీఆర్‌తోనూ, కేటీఆర్‌తోనూ మంతనాలు కూడా జరిపారు. ఇదంతా మిగతా 2లో



# అన్నదాతలపై మోడీ వల

- రైతులకు బీజేపీ సర్కారు మళ్లీ గాలం
- గతంలో హామీనిచ్చినా... మద్దతు ధరపై అనాసక్తత
- రైతుబంధు మాదిరి పథకానికి వ్యూహం
- లోక్‌సభ ఎన్నికల్లో గట్టెక్కేందుకు కమలనాధుల ఎత్తులు

**న్యూఢిల్లీ :** మరికొద్ది నెలల్లో నరేంద్ర మోడీ ఎన్నికల క్షేత్రంలోకి వెళ్ళనున్నది. గత నాలుగున్నరేండ్లుగా ప్రజానుకూల నిర్ణయాలు తీసుకోని మోడీ సర్కారు... రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు ఉన్న తరుణంలో తాయిలాలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఆయన ప్రభుత్వం చివరిసారిగా ప్రవేశపెట్టబోయే బడ్జెట్ ఎలా ఉండబోతోందన్న సర్వత్రా ఆసక్తిగా మారింది. అయితే, మోడీ సర్కారు దష్టి అంతా మెజారిటీ ఓటుబ్యాంక్ గ్రూప్‌పైనే ఉన్నది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో మూడు కీలక రాష్ట్రాల్లో( మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్)లో అధికారాన్ని కోల్పోయిన బీజేపీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో అలాంటి పొరపాట్లకు పోకుండా జాగ్రత్తలు పడుతున్నది. మూడు రాష్ట్రాల్లో రైతులు మెజారిటీ ఓటు బ్యాంక్ అయినప్పటికీ... ఆ వర్గం సమస్యలను పెడచెవిన పెట్టడమే బీజేపీ ప్రభుత్వానికి శరాఘాతంగా మారింది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో రైతులకు భారీగా తాయిలాలు ప్రకటించేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమైంది . రుణమాఫీ మంత్రంతోనే ఆ మూడు రాష్ట్రాల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సఫలీకతుడయ్యారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోనూ రుణమాఫీనే ప్రధాన ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నారు. ఇదే సందర్భంగా రుణమాఫీ రైతుకు తాత్కాలిక ఉపశమనమేనని.. అన్నదాత సమస్యలకు శాశ్వత పరిష్కారమార్గాలు చూపేందుకు మోడీ ప్రభుత్వం క షి చేస్తోందని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. కాగా, దీనిపై బీజేపీ కూడా తీవ్రంగా ద ష్టి సారిస్తున్నట్టు తెలియవస్తోంది. అయితే, ఇప్పటివరకు ఢిల్లీ మీడియాకు లీకులు మాత్రమే ఇస్తున్న కేంద్రం విధాన పరంగా తీసుకునే నిర్ణయమెంటో తేలాల్సి ఉంది.

**మాఫీలు చెబుతున్న మతలబులేంటీ?**

ఇప్పటి వరకు రుణమాఫీలు ప్రకటించిన పార్టీలు ఎన్నికల క్షేత్రంలో ఎంతోకొంత గట్టెక్కాయి. దేశంలో ఏప్రిల్ 2017 నుంచి 8 రాష్ట్రాల్లో రైతు రుణమాఫీ అమలౌతోంది. ప్రస్తుతం రైతు రుణమాఫీ విలువకు 1.9 లక్షల కోట్లు.. అంటే 2018-19 రక్షణ శాఖ బడ్జెట్‌లో 2/3 వంతు. రైతు రుణమాఫీ అన్నదాతకు తక్షణ ఉపశమనం ఇవ్వొచ్చుగానీ.. రైతు సంక్షోభాన్ని నిలువరించడంలో అంతగా ప్రభావం చూపక పోవచ్చన్నది నిపుణుల మాట. అయితే, దీనికి కావాల్సిన చర్యలు ఏమిటి అన్న అంశంపై బీజేపీ పెద్దగా ఆలోచన చేయడం లేదు. నాబార్డు సమాచారం ప్రకారం 2015 జులై-2016 జూన్ మధ్య రుణాలు పొందిన రైతు కుటుంబాలు కేవలం 43.5 శాతం. 69.7 శాతం రైతు కుటుంబాలు వ్యవస్థీకత రుణాల ద్వారానే వ్యవసాయాన్ని చేస్తున్నాయి.. ఈ లెక్కలతో రుణమాఫీ ద్వారా లబ్దిపొందేది కొన్ని కుటుంబాలేనని స్పష్టమవుతోంది. అయితే, ప్రధాని మోడీ ఇటీవల ఓ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లా డుతూ రుణమాఫీ శాశ్వత పరిష్కారం కాదన్నారు. ఇది అక్షరాల నిజమే. కానీ ప్రత్యామ్నాయ అంశంపై మోడీ సర్కారు పెద్దగా దష్టి సారించడం లేదన్న విమర్శలూ వస్తున్నా యి. కనీస మద్దతు ధర ప్రకటించాలని అన్నదాతలు, రైతు సంఘాలు కోరుతున్నాయి. రైతులకు ఆదుకునేందుకు సాయం చేయడం మంచిదే కానీ.. రుణమాఫీ లాంటి తాయిలాలు ప్రకటించడం వల్లే చాలా రాష్ట్రాల్లోని రైతులు అప్పులకు అలవాటైపోయారని ప్రచారాలు చేస్తున్నారు. బ్యాంకులతో కొంతమంది మధ్యవర్తులు కుమ్మక్కై.. రైతుల వద్ద కమీషన్లు తీసుకోవడం అలవాటైపోయాక నిజంగా డబ్బు అవసరమైన రైతుకు రుణాలు అందడం లేదు. ఇక రాష్ట్రాల్లో అధికారం కోసం ప్రాంతీయ పార్టీలు రుణమాఫీ సంస్కతిని పెంచిపోషి స్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల కారణంగా అభివద్ధి కార్యక్రమాలకు కేటాయించాల్సిన నిధుల్లో కోతలు పెట్టడం పరిపాటిగా మారుతోంది.

**అసలైన పరిష్కారం ఏంటీ?**

ప్రస్తుతం వ్యవసాయ రంగం నిపుణులు ఎంఎస్ స్వామినాథన్ చెబుతున్న లెక్కల ప్రకారం... మనదేశంలో వ్యవసాయ సంక్షోభ నివారణకు రుణమాఫీనే ఆయుధంగా చూపేకంటే.. కనీస మద్దతుధర పెంపు, మెరుగైన మార్కెట్ సౌకర్యాల కల్పన వంటివి మంచి ఫలితాలనిస్తాయని చెబుతున్నారు. కనీస మద్దతు ధరను పెంచడం వల్ల పండిచిన పంటలకు మంచి ధరలు పలికి...ఎక్కువ శాతం రైతు కుటుంబాలకు లబ్ది జరుగుతుందని అంచనా వేస్తున్నారు. రైతు రుణాలను మాఫీ చేసేకంటే వారి సమస్యకు శాశ్వత మిగతా 2లో



## చోక్సీ కోసం సీబీఐ

**న్యూఢిల్లీ :** కోట్లాది రూపాయలు కొల్లగొట్టి - బ్యాంకులకు ఎగనామం పెట్టిన ఆర్థిక ఉగ్రవాది మోహుల్ చోక్సీని పట్టుకునేందుకు భారత అధికారులు రంగం సిద్ధం చేశారు. అతడిని భారత్ తీసుకొచ్చేందుకు మార్గం సుగమం కావడంతో ఆయన కోసం సీబీఐ(సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) - ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టోరేట్(ఈడీ) అధికారులు ప్రత్యేక విమానంలో బయలుదేరినట్లు సమాచారం. వజ్రాల వ్యాపారం పేరుతో బ్యాంకులను మోసం చేసిన నీరవ్ మోడీకి మోహుల్ చోక్సీ మేనమామ. పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ. 13 వేల కోట్ల కుంభకోణంలో మోహుల్ చోక్సీ ప్రధాన నిందితుడు. బ్యాంకింగ్ రంగంలోనే అతిపెద్ద కుంభకోణంగా దీనిని పేర్కొన్నారు. అయితే కోట్లు కొల్లగొట్టిన మోహుల్ చోక్సీ గత సంవత్సరం జనవరి 4న విదేశాలకు పరారయ్యాడు. వెస్టిండీస్‌లోని కరెబియన్ అడవుల్లో ఆయన అక్రమంగా నివాసం ఉంటున్నాడు. ఇక్కడ యాంటిగ్వా పౌరసత్వాన్ని కూడా తీసుకున్నారు. వీసాలు లేకుండానే ఇక్కడి ప్రభుత్వం 132 దేశాల వారికి పౌరసత్వాన్ని పొందేందుకు అవకాశం ఇస్తుంది. పెట్టుబడుల నెపంతో చాలా మంది ఆర్థిక నేరగాళ్లు ఇక్కడ తలదాచుకుంటారు. దీంతో ఆయనను తీసుకొచ్చేందుకు ఆ దేశాల అధికారులతో భారత్ సంప్రదింపులు జరిపింది. గత సంవత్సరంలోనే మంత్రి సుష్మాస్వరాజ్ ఆ దేశ విదేశాంగ మంత్రి ఇపి చెట్ గ్రీన్ తో సమావేశమయ్యారు. దీంతో మోహుల్ చోక్సీని మిగతా 2లో

## అప్పన్న మెట్లపై యువకుడు ఆత్మహత్య

### విశాఖవాసిగా ప్రాథమిక గుర్తింపు.. రంగంలోకి బ్లూకోల్ట్స్ పోలీసులు



**సింహాచలం, న్యూస్‌లీడర్ :** పవిత్ర దేవాలయమైన సింహాచలం అప్పన్నస్వామి ఆలయ మెట్ల వద్ద ఆదివారం అపశృతి చోటుచేసుకుంది. అప్పన్న మెట్లపై ఓ వ్యక్తి ఆత్మహత్యచేసుకొని మృతి చెందిన సంఘటన అందరినీ కలిచివేసింది. మృతుడు నోటిలో నురగలు రావడం బట్టి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టుగా అనుమానిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో మృతుడు జేబులో వున్న ఆధారకార్డు ఆధారంగా 35 సంవత్సరాలుగా,విశాఖనగరానికి చెందిన పెంటపల్లి దుర్గారావుగా గుర్తించారు. గోపాలపట్నం బ్లూ కోల్ట్స్ పోలీసులు రంగంలోకి దిగి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహా మాయలోడు

### బాబూ.. నీ మాటలు నమ్మం

### వైసీపీ నగర అధ్యక్షులు మళ్ల ఎద్దేవా



**శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ :** రాష్ట్రంలో అవినీతి తప్ప..అభివృద్దిని ఏం చేశారో చెప్పే దమ్ము ధైర్యం తెదేపా నాయకులకు ఉందా అని వైకాపా నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ ధ్వజమెత్తారు. జీవీఎంసీ 49వ వార్డు మల్కాపురం పరిధి శ్రీ మరిడిమాంబ కల్యాణ మండపంలో నియోజకవర్గం వైకాపా యూత్ అధ్యక్షులు గేదెల రమణ ఆధ్వర్యంలో జరిగిన పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 45 నుంచి 49వ వార్డులకు చెందిన యువతీ, యువకులతో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టరు మళ్ల విజయప్రసాద్ ముందుగా మాట్లాడుతూ గతంలో బాబు ఇచ్చిన హామీలలో డ్వాక్రా మహిళలు, రైతు రుణ మిగతా 2లో

### హుకుంపేటలో దంపతుల ఆత్మహత్య

### రైలు కింద పడి కానిస్టేబుల్ దుర్మరణం

2లో

## అందంగా లేనా...!

### అలరించిన డాగ్ షో



వైజాగ్ పెట్ లవర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బీచ్‌రోడ్ హవా మహల్‌లో డాగ్ అండ్ పెట్ షో నిర్వహించారు. వివిధ జాతులు, దేశాలకు చెందిన శునకాలను అందంగా అలంకరించుకొని పోటీలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ జహీర్ అహ్మద్, పెట్ సోములు, పోతనరెడ్డి పాల్గొన్నారు. -న్యూస్‌లీడర్, విశాఖపట్నం

## అనాథ పిల్లల గగన విహారం

### ట్రూ జెట్ వింగ్స్ ఆఫ్ హోప్




**కడప :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనాథ పిల్లలకు మేఘా టర్బో ఎయిర్వేస్ చిన్నారులు కలలలో కూడా ఊహించని విమానయానాన్ని అందించింది. పిల్లల్లో అత్మ స్థైర్యాన్ని పెంపొందించేందుకు ట్రూజెట్ "వింగ్స్ ఆఫ్ హోప్" పేరుతో చేపట్టిన కార్యక్రమాన్ని గత ఏడాదిగా నిర్వహిస్తున్నది. అనాథ పిల్లలకు విమానయానాన్ని ఉచితంగా కల్పించడంతో పాటు వారిని వివిధ దర్శనీయ స్థలాలకు తీసుకువెళుతున్నది. వింగ్స్ ఆఫ్ హోప్-3 కార్యక్రమంలో భాగంగా చార్మినార్కు చెందిన ఆశ్రిత రెయిన్ బో ఫౌండేషన్ గాజుల రామారానికి చెందిన కేర్ అండ్ లవ్ స్వచ్ఛంద సంస్థలకు చెందిన 30 మంది చిన్నారులను శనివారం ఉదయం 9.15 నిమిషాలకు కడపకు ట్రూజెట్‌విమానంలో తీసుకువెళ్లింది. పిల్లలంతా ఉత్సాహంగా విమానంలోకి ప్రవేశించారు. విమానం గాలిలోకి ఎగిరే సమయంలో "జింగ్... జింగ్.. అమేజింగ్..." అంటూ కేరింతలు కొట్టారు.

### జగమే మాయ!




ఓ సారి మీ ఫోన్ ఇస్తే.. యూట్యూబ్‌లో జైలు నుండి ఎలా తప్పించుకోవాలో చూస్తారట!

## స్వామి లేకున్నా.. సేవలాగవు



**న్యూఢిల్లీ :** ఇటీవలే శివైక్యం అయిన కర్ణాటక రాష్ట్రం తుముకూరు ప్రాంత సిద్ధగంగ అశ్రమ మఠాధిపతి అయిన శ్రీ శివకుమారస్వామిజీ నడిచే దేవుడిగా కొలువబడ్డారు. నూటా పదకొండేళ్ల వయసులో ఆయన తుదిశ్వాస విడిచారు. కర్ణాటక ఆవల ప్రజలకు ఆయన గురించి పెద్దగా తెలియక పోవచ్చు. అయితే కర్ణాటకకు ఏ రాజకీయనేత వచ్చినా స్వామీజీ దర్శనం చేసుకునేవాళ్లు. దీనికి ఢిల్లీలోని సూపర్ పవర్ పొలిటీషియన్లు ఎవ్వరూ మినహాయింపు కాదు. సోనియాగాంధీ, మోడీ, అమిత్ షా వంటి పొలిటీషియన్లు ఈ స్వామీజీ ముందు సాగిలపడిన ఫొటోలు జాతీయ వ్యాప్తంగా ప్రచురితం అయ్యేవి. బయటి వాళ్లకు అలా పరిచయం ఉన్నా.. కన్నడీగులకు మాత్రం ఆరాధ్యనీయుడు శివకుమారస్వామీజీ. ఒకవైపు కర్ణాటకలోనే చాలామంది స్వామీజీల, మఠాధిపతుల గుట్టు బయటపడింది గత కొన్నేళ్లలో. అలాంటి దొంగస్వాముల మధ్య కూడా శివకుమారస్వామీజీ నడిచే దేవుడిగా కొలవబడ్డారు. అందుకు కారణం ఆయన సేవా నిరతి. పనే దైవం.. అని ప్రబోధించిన బసవణ్ణ? ప్రబోధాలను స్వామీజీ నొక్కి చెప్పారు. ఎంత గొప్పతత్వం! కేవలం తత్వం బోధిచండమే కాదు.. అంతకు మించి సేవా కార్యక్రమాలతో ప్రజలకు ఎంతో మేలు చేశారు ఈ స్వామీజీ. ప్రత్యేకించి విద్యాదాతగా ఎంతో గొప్పపేరుంది. ప్రైమరీ స్కూల్స్ నుంచి ఇంజనీరింగ్ కాలేజీల వరకూ శివకుమార స్వామిజీ విద్యాలయాలకు ఎంతో మంచి పేరుంది. కులాలకు, మతాలకు అతీతంగా అనునిత్యం కొన్ని వేలమంది విద్యార్థులకు అన్ని సౌకర్యాలనూ సమకూర్చి పెట్టి చదువులు చెబుతున్నారు. ఇక స్వామీజీ ఆశ్రమంలో అనునిత్యం కొన్ని వేలమంది ఆశ్రయం పొందుతున్నారు. ప్రతిరోజు వేలమందికి అక్కడ చక్కటి భోజనం పెడతారు. మరో అశ్చర్యపరిచే అంశం ఏమిటంటే మఠంలో అశ్రయం మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్


**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజిమెంట్



విశాఖపట్నం | సోమవారం 28-1-2019 | Minimum 1 week | రోజుకి రూ.60/- మాత్రమే Size : 1x3
CONTACT : 92466 11999 | 5% GST EXTRA

**లోకేష్ గోల్డ్ లోన్స్**
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి - మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
10301 24/12-29/01

**HOME LOANS MORTGAGE LOANS**
మీకుగాని, మీ ఆస్తిపై గాని ఎలాంటి ప్రోబ్లమ్స్ ఉన్నా మీకు ఎటువంటి ఆదాయం లేకపోయినా మీ ఆస్తిపై 5 లక్షల నుండి 50 కోట్ల వరకు 5 రోజులలో లోన్ పొందే అద్భుత అవకాశం... సంప్రదించండి..
99 666 22394
10322 23/1 - 23/2




అనుభవం గల వెయిటర్స్ (జీతం:10,000/-) హెల్పర్స్ (జీతం: 9,000/-) క్లీనర్స్ (జీతం: 7,000/-) వెంటనే కావలెను.
Real DEEPAK PUNJABI DHABA A/C
93931 09246
10327 26/1 - 02/2

**కావలెను**
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్‌మెన్స్, సేల్స్ గర్ల్స్, హౌస్ వైఫ్స్, రిటైర్డ్ పర్సన్స్, స్టూడెంట్స్, అందరూ అర్హులే. పార్ట్ టైం/ఫుల్ టైం. కావలసినవి : ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్, 2 ఫొటోస్
83983 67235
10251 26/1 - 01/2

**కావలెను**
సేల్స్ గర్ల్స్, ట్యాలీ తెలిసిన బిల్లింగ్ స్టాఫ్ కావలెను.
శ్రీ రామ్ జ్యూయలర్స్
7680937945, 7780282275
10324 25/1 - 01/2

**కావలెను**
ద్వారకానగర్ డార్మెటరీ నందు పనిచేయుటకు అసిస్టెంట్స్ కావలెను. మంచి జీతం + ఉచిత వసతి. స్థానికేతరులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
99668 27899
93488 87373
10326 26/01-02/02

**FAST LOANS**
రెసిడెన్స్, కమర్షియల్ బిల్డింగ్ కొనుట లేదా నిర్మించుట లేదా తనఖాపై, స్థలం కొనుట లేదా, తనఖాపై, ఇండస్ట్రీస్, ప్రాజెక్ట్స్, స్కూల్స్, OD, టర్మ్‌లోన్, టేకోవర్+టాపప్ లోన్ ఏదైనా upto 5cr, Cibil Problem ఉన్నా ITR's లేకున్నా కూడా సంప్రదించండి.
79890 77965
13319 09/01 - 11/02

**మూలికా వైద్యం**
అంగస్తంభన లేకపోవడం సెక్స్‌లో ఎక్కువసేపు చేయలేకపోవడం అంగం లావుగా, ధృడంగా, బలంగా ఉండుటకు మూలికా ఔషధం. వయస్సు పైబడిన వారుకూడా వాడవచ్చు.
డా॥ Ch. రామకృష్ణ (విజయవాడ)
84650 56299
13323 25/01-01/02

**ఫ్లాట్ ఫర్ సేల్**
అల్లిపురం బజారు వద్ద గ్రౌండ్ ఫ్లోర్ 13 లక్షలు, మొదటి అంతస్తు 12 లక్షలు, రెండవ అంతస్తు 1 లక్షలు (బ్యాంక్ సదుపాయం కలదు) 3 ఫ్లోర్లు మొత్తంగా కూడా అమ్మబడును.
98496 55666
10248 26/1 - 02/2

**WANTED**
1. RECEPTIONIST-CUM COMPUTER OPERATORS - 2
2. TELECALLER - 2
3. TECHNICIAN & ELECTRICIANS -5
Aquaguard Customer Care Gurudwara Jn., VSP
94406 93146
11260 25/0101/02

**కావలెను**
వైజాగ్ కార్ వాష్‌లో పనిచేయుటకు బోయ్స్ కావలెను.
జీతం : 7500/-
88867 71878
11259 25/1 - 01/2

**అర్జెంటుగా కావలెను**
అనకాపల్లి ప్రముఖ స్కూల్‌లో పనిచేయుటకు ప్రిన్సిపాల్ - 1 క్లర్క్ - 1 కావలెను.
(ఆడవారు మాత్రమే సంప్ర॥)
62817 37628
10250 25/01-01/02

**కావలెను**
ఆంధ్రా టైమ్స్ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను.
73966 61188
94938 94545
andhratimes123@gmail.com
10319 21/01 - 28/01

**WANTED TEACHERS**
WANTED 2 + years EXP. Teachers for 1st to 10th STD (All Subjects) English Fluency must.
N.T.SCHOOL, Akkayyapalem, Nr. Maharani Parlour, 80Ft. Rd. VSP-16, Ph. 99590 94720
13322 25/01-01/02

**అమ్మకం.. అమ్మకం**
కమర్షియల్ షాపులకు, ఆఫీస్‌లకు అనువైన అల్యూమినియం పార్టిషియన్స్ అమ్మకమునకు కలవు.
92466 71939
92466 11999

**LAND FOR SALE**
34 Cents Agricultural Land at Korukonda, VZM District, Survey No.196/8, 196/15. Owner Voluntary Organization. Interested Parties Need to Apply within 30 days from today by email.
kows.foru@gmail.com
91545 40173
10244 21/01 - 28/01

**అమ్మకం**
హాస్టల్‌లో ఉన్న (ఐరన్) మంచాలు అమ్మకమునకు కలవు.
81211 37373
11257 21/1 - 28/1

**WANTED**
Required SALES EXECUTIVE for Industrial Equipments (GODREJ PRODUCTS)
0891-2767669, 9848147669
surya_associated@yahoo.co.in
11258 23/1 - 30/1

**కావలెను**
శ్వేత ప్లాస్టిక్ షాపు నందు పని చేయుటకు కౌంటర్ గర్ల్స్ జీతం : 5000/-, టైలర్స్ (F) జీతం : 6000/-, హెల్పర్స్ (F) జీతం : 5000/-, టైమింగ్స్ 9 AM to 8.30 PM
99495 70033
11256 21/1 - 28/1

**కావలెను**
పోతిన మల్లయ్యపాలెంలో పనిచేయుటకు
• కటింగ్ మాస్టర్లు
• అసిస్టెంట్ కుక్
• సౌత్ ఇండియన్ కుక్
• టిఫిన్ మాస్టర్
80748 19770
10246 22/1 - 29/1

**కావలెను**
టైలర్స్ M/F
ప్యాంటులు ఐరన్ చేయుటకు M/F కావలెను.
హాసిని టెక్స్‌టైల్స్
9849807525, 8688686628
10225 27-12/29-01

**APSRTC**
విశాఖ పట్నం - 1 డిపో వాల్వో ఏసి బస్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను.
91822 67396
10323 24/1 - 31/1

**అమ్మకం**
మహీంద్ర & మహీంద్ర జీప్స్-8 THAAR BS-4 2017 మోడల్ అమ్మకమునకు కలవు.
98485 02079
74164 17720
10325 25/1 - 01/2

లీడర్
చదవండి ! చదివించండి!!

**కావలెను**
లోన్స్ ఆఫీస్‌లో పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ (స్త్రీ) కావలెను
జీతం : రూ. 6500/-
అర్హత : 10th to Inter
వయస్సు : 18 - 28
95537 66688
10245 22/1 - 29/1

**హోమియో వైద్యం**
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
హోమియో క్లినిక్
9290128515
8019141135
Consult for Chronic Diseases, 35 years Exp. in Homeo Speciality in chindren, Women & Geriatric Problems

**కావలెను**
వైజాగ్ ద్వారకా నగర్ 5వ లైన్ లో గల ప్రముఖ వెజ్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు
• చైనీస్ అండ్ నార్త్ ఇండియన్ లో అనుభవం గల మాస్టర్స్ అండ్ అసిస్టెంట్ మాస్టర్స్ • సప్లయర్స్ కావలెను.
జీతం + వసతి + భోజనం
99124 62673
10320 21/01-28/01

**WANTED**
PHOTOSHOP OPERATOR
Experience : 1 year Min. Qualification : 10th (or) above
OFFICE BOY
Qualification : 10th & Basic Computer Knowledge
NAD Jn., Beside Hirawat, VSP-9.
83748 49196
89190 30542
10321 21/01 - 28/01

# అన్నదాతలపై మోదీ వల

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కారమార్గాలు చూపే విధంగా చర్యలు అవసరమని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు.

**దోపిడీ దారులు దళారులే**

దేశవ్యాప్తంగా నెలకొన్న వ్యవసాయ సంక్షోభంపై ఇండియన్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ రిలేషన్స్(ఐసీఆర్ఐఈఆర్)- ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్( ఓఈసీడీ ) సంయుక్తంగా పరిశోధన చేశాయి. మధ్యవర్తుల కారణంగా రైతుల ఉత్పత్తులకు మార్కెట్‌లో సరైన ధరలు రాకపోవడం ఆంక్షలతో కూడిన విధానాల వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లకు ఉత్పత్తులను తరలించే అవకాశాలు దక్కడం లేదని ఐసీఆర్ఐఈఆర్- ఓఈసీడీ పరిశోధనలో తేలింది. దీంతో స్థూల వ్యవసాయ ఆదాయం ఏడాదికి 6 శాతం కంటే తక్కువ స్థాయికి పడిపోతుందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల ను రైతును గట్టెక్కించేందుకు మోడీ ప్రభుత్వానికి మంచి అవకాశం లభించిందని.. మధ్యంతర బడ్జెట్‌లో రైతుకు ప్రకటించే తాయిలాలు మెజారిటీ రైతులకు చేయూతనిచ్చేలా ఉండాలని సూచిస్తున్నారు.

# ఫిలిప్పీన్స్‌లో బాంబు పేలుళ్లు

(మొదటిపేజీ తరువాయి)


ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేసి సహాయక చర్యలు చేపట్టారు. చర్చిలోపల తొలి బాంబు పేలుడు జరగ్గా.. రెండోది కాంపౌండ్ బయట చోటుచేసుకుందని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఆ దేశ రక్షణ శాఖ కార్యదర్శి డెల్ఫిన్ లోరెన్జనా స్పందించారు. అన్ని ప్రాంతాల్లో భద్రత పెంచాలని.. ప్రార్థనాస్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరినట్లు చెప్పారు. ఈ ఘటనకు బాధ్యులుగా ఇప్పటివరకూ ఏ సంస్థ ప్రకటించుకోలేదు. జోలో ద్వీపంలో అబు సయ్యాఫ్ సంస్థ మిలిటెంట్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ సంస్థను అమెరికా నిషేధిత జాబితాలో చేర్చింది. గత కొంత కాలంగా ఈ ఉగ్రవాద సంస్థ ఆ ప్రాంతంలో బాంబు పేలుళ్లు, కిడ్నాప్‌లు, శిరచ్ఛేదనలకు పాల్పడుతూ మారణహోమాన్ని సృష్టిస్తోంది.

# బాబుకి చెమటలు

(మొదటిపేజీ తరువాయి)

గవర్నర్ నరసింహన్ ఏర్పాటు చేసిన 'ఎట్ హోం' కార్యక్రమంలోని సందడి. నిజానికి నరసింహన్ రెండు తెలుగు రాష్ట్రాలకీ గవర్నర్ గనుక.. ఇరు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు ఈ ఎట్ హోం కార్యక్రమానికి హాజరవుతారు. గతంలో చంద్రబాబూ హాజరయ్యారు.. కేసీఆర్‌తో మంతనాలూ జరిపారు. ఎడమొహం పెడమొహంగా చంద్రబాబు, కేసీఆర్ వున్నప్పుడు ఇదే గవర్నర్ నరసింహన్.. ఇద్దరినీ కలిపిన విషయాన్ని ఎలా మర్చిపోగలం.? ఆయన పెద్దరికం ఆయన చూపించారు. ఆ తర్వాత కేసీఆర్ - చంద్రబాబు కొన్నాళ్ళు కలిసే వున్నారు.. మళ్ళీ విడిపోయారు. అది వేరే సంగతి. కేటీఆర్, వైఎస్ జగన్ ఇంటికి వెళ్ళి ఫెడరల్ ఫ్రంట్ గురించిన ఆలోచనల్ని పంచుకుంటేనే చంద్రబాబుకి మండిపోయింది. అలాంటిది ఎట్ హోంలో పవన్‌కళ్యాణ్, కేసీఆర్‌ని కలిశాక ఊరుకుంటారా.? ఛాన్సే లేదు. పవన్‌కళ్యాణ్‌తో పొత్తు కోసం చంద్రబాబు ఇప్పుడు నానా తంటాలూ పడుతున్నారు. ఈ టైమ్‌లో పవన్ - కేసీఆర్ కలయిక చంద్రబాబుకి మింగుడుపడే విషయమే కాదు. అలాగని పవన్‌ని చంద్రబాబు తిట్టనూ లేరు. కుడితిలో పడ్డ ఎలకలా తయారైందిప్పుడు చంద్రబాబు పరిస్థితి. దేన్నయినాసరే అందరూ తన కళ్ళతోనే చూడాలనే నైజం చంద్రబాబుది. అదే ఆయన్ని రాజకీయంగా దిగజార్చేస్తూ వస్తోంది.


# 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు



దిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు సమావేశాలు జరగనున్నాయి. ప్రస్తుత ప్రభుత్వానికి ఇవే చివరి పార్లమెంట్ సమావేశాలు కానున్నాయి. ఫిబ్రవరి 1న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఈనెల 30న అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు తెలిపారు. ఆర్థిక మంత్రి అరుణ్జైట్లీ అనారోగ్యంతో అమెరికాలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో తాత్కాలికంగా ఆ శాఖ బాధ్యతలను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్కు అప్పగించారు. ఫిబ్రవరి 1న పీయూష్ గోయల్ లోక్సభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు.

# కలాం శాట్ దేశానికి గర్వకారణం

## 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోదీ



దిల్లీ: 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆదివారం జరిగిన మన్ కీ బాత్ 52వ ఎపిసోడ్లో భాగంగా ఆయన నేతాజీ సుభాష్ చంద్ర బోస్, శివకుమార స్వామికి నివాళులర్పించారు. ఇందులో భాగంగా కలాంశాట్, రేడియో ప్రాముఖ్యం తదితర అంశాలపై మాట్లాడారు.

' సుభాష్ చంద్రబోస్ పోరాటయోధులకు హీరో. స్వాతంత్ర్యపోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. వివిధ నినాదాలతో యువతలో స్ఫూర్తి రగిలించేవారు. అటువంటి మహనీయుడు మన దేశంలోనే జన్మించడం భారత ప్రజల అదృష్టం'.

' శివకుమార స్వామీజీ సిసలైన బసవేశ్వర స్వామి భక్తుడు. ఆజన్మాంతం ఆయన సమాజం కోసమే బతికారు. వేలాది మందికి విద్య, వైద్య, ఆర్థిక సమస్యలను తీర్చారు. 2007లో ఆయనను నేను కలిసే అవకాశం వచ్చింది. ఆ రోజును ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి'.

జ'అంతరిక్షంలో పరిశోధనలు చేసే స్థాయికి ఈ రోజు మన దేశ యువత ఎదిగింది. ఇది గర్వించదగ్గ సమయం. మన దేశానికి చెందిన విద్యార్థులు ఉపగ్రహాలు పంపే స్థాయికి చేరుకున్నారు. అలాంటి వారిని మనం ప్రోత్సహించాలి. దేశ ప్రజలు గర్వించదగ్గ కలాం శాట్ను మన విద్యార్థులే తయారు చేసి ప్రారంభించారు. యువత ఇంతకంటే ఉన్నతస్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాను'.

'మన్ కీ బాత్' కార్యక్రమం ఏర్పాటు చేసింది రాజకీయ ఉపన్యాసాలు ఇవ్వడానికి కాదు. మీతో(దేశ ప్రజలు)కాసేపు ముచ్చటించాలన్నదే దీని ఉద్దేశం. ఇక్కడ ఎలాంటి రాజకీయ అంశాలకు తావు లేదు. నెలకోసారి మీతో మాట్లాడే అదృష్టం నాకు కలిగింది. ప్రతి నెలా ఈ కార్యక్రమాన్ని వినే వారి సంఖ్య పెరుగుతోంది. ప్రజల అభిప్రాయాలు ఫోన్లు, ఈ-మెయిళ్లు, సందేశాల ద్వారా అందిస్తున్నారు.

### కుటుంబ కలహాలతో భార్యాభర్తలు ఆత్మహత్య

**హుకుంపేట, న్యూస్‌లీడర్:** విశాఖపట్నం జిల్లాలోని హుకుంపేట మండలం గడ్డి కించు మండలో విషాదం చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో భార్యాభర్తలు ఇద్దరూ బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన ఆదివారం ఉదయం జరిగింది. మృతులు రామచందర్, రేణుకగా గుర్తించారు. మృతదేహాలాన్ని పోస్టుమార్టంకు తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సేనాపతి జిల్లాలో భూకంపం

మణిపూర్ : మణిపూర్ రాష్ట్రంలోని సేనాపతి జిల్లాలో భూకంపం సంభవించింది. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.2గా నమోదైంది. భూ ప్రకంపనలకు స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లలో నుంచి ప్రజలు బయటకు పరుగులు తీశారు.

# స్వామి లేకున్నా.. సేవలాగవు

(మొదటిపేజీ తరువాయి)

పొందుతున్న విధ్యార్థుల నుంచి అక్కడ ఉండే వేలమందికి ప్రతిరోజు రాగిసంగటి ముద్దలు తయారుచేసి తయారుచేసి పెట్టడం. ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. ఈ స్వామీజీ వివాద రహితులు. లింగాయత్ సామాజికవర్గాన్ని ప్రత్యేక మతంగా ప్రకటించాలన్న రాజకీయం జరిగినప్పుడు అదే సామాజికవర్గానికి చెందిన శివకుమారస్వామీజీ పెదవి విప్పలేదు. ఆఖరికి ఆయన ఆశ్రమంలోని సన్యాసులే రెండుగా చీలిపోయి.. ప్రత్యేకమతం కావాలని ఒకరు, వద్దని కొందరు వాదించినా.. స్వామీజీ మాత్రం ఆ వివాదంపై స్పందించలేదు. ఆయన ఎటు స్పందించి ఉన్నా అదో వివాదమే అయ్యేది. అయితే శివకుమారస్వామీజీ మాత్రం అద్భుతమైన పరిణతి చూపించారు. ఒకవైపు డేరా బాబాలను, నిత్యానందలను చూస్తున్నాం మన సమాజంలోనే. ఇలాంటి పరిస్థితుల్లో కూడా సన్యాసం మీద గౌరవాన్ని నిలుపుతున్న వాళ్లలో ఈ స్వామీజీ అగ్రగణ్యులు. ఆయన శివైక్యం చెందినా.. ఆయన స్ఫూర్తి మాత్రం నిలవాలి. ఆయన అందరి మధ్యన లేకపోయినా.. వారి సేవా కార్యక్రమాలు మాత్రం కొనసాగాలని ఆశిద్దాం.

# తమ్ముడు ముచ్చట్లు

(మొదటిపేజీ తరువాయి)


జరిగాయి. ఓవైపు పవన్ కల్యాణ్ - కేటీఆర్ మధ్య ముచ్చట్లు - ఆ వెంటనే పవన్ కల్యాణ్ - కేసీఆర్ మధ్య చర్చలు జరిగాయి. కాగా ఏపీలోని రాజకీయ పరిస్థితులపై గులాబీ దళపతి - జనసేనాని మధ్య చర్చలు కొనసాగాయని పలువురు అంచనావేస్తున్నారు. ఈ సందర్భంగా ఫెడరల్ ఫ్రంట్ లో వైఎస్ జగన్ పై కూడా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. కేటీఆర్ -జగన్ భేటీపై కూడా పవన్ కల్యాణ్ కామెంట్ చేసినట్టు సమాచారం. మొత్తంగా ఏపీ - తెలంగాణ నేతలు ఈ ఎట్ హోం కార్యక్రమానికి హాజరుకాగా విందు సమావేశం కాస్త రాజకీయ చర్చల వేదికైందని పలువురు చర్చించుకుంటున్నారు.

# చోక్సీ కోసం సీబీఐ

(మొదటిపేజీ తరువాయి)

పంపించేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. దీంతో అధికారులు బోయింగ్ విమానంలో మోహుల్ చోక్సీని తీసుకొచ్చేందుకు బయలుదేరినట్లు సమాచారం. కాగా ఆయన పాస్పోర్టును గత ఏడాది ఫిబ్రవరిలోనే భారత్ రద్దు చేసింది. అలాగే నీరవ్ మోడీని తీసుకొచ్చేందుకు భారత్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అయితే సాంకేతికపరమైన చిక్కులు రావడంతో కాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.

# మార్చి 11 నుంచి అప్పన్న ఆలయంలో 'శ్రీ సర్వతోభద్రనృసింహ యాగం'



- 10 రోజులు పాటు నిర్వహణ
- 120 మంది రుత్వికులతో 32 హోమకుండాలు
- ఈవో రామచంద్రమోహన్


**సింహాచలం,న్యూస్‌లీడర్:** సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో మార్చి 11 వ తేదీ నుంచి 20వ తేదీవరకు 10 రోజులపాటు యాగం నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి కోడూరు రామచంద్ర మోహన్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆలయ అధికారులతో ఆదివారం ఈవో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ లోక కళ్యాణార్థం నృసింహ యాగాన్ని నిర్వహించడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ ఏడాది యాగాన్ని మరింత వైభవంగా నిర్వ హించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. 120 మంది రుత్వికులతో 32 హోమకుం డాలతో హోమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇష్టి ఉభయదాతలకు రూ.5,116, హోమ కుండం యాజమాన్యం ఉభయదాతలకు రూ.1,116 గా రుసుము నిర్ణయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రైలు కింద పడి కానిస్టేబుల్ దుర్మరణం

**కురుపాం, న్యూస్‌లీడర్:** రైలు కిందపడి ఓ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం విజయనగరం జిల్లా కొమరాడ మండలం విక్రమాపురం వద్ద చోటుచేసుకుంది. మృతుడు ఆ గ్రామానికి చెందిన సిరిపురపు రత్నాకర్ (30)గా రైల్వే పోలీసులు గుర్తించారు. విశాఖలోని 16వ బ్యాచ్ బెటాలియన్‌కు ఎపీఎస్పీ కానిస్టేబుల్ సిరిపురపు రత్నాకర్ ప్రస్తుతం పాడేరులో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి పార్వతీపురం రైల్వే పోలీసులు, కొమరాలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# మహా మాయలోడు

(మొదటిపేజీ తరువాయి)



మాఫీ కానీ, అలాగే యువత నిరుద్యోగ భృతితో పాటుగా ప్రధా నంగా మీ అందరినీ బాబు వస్తే.. జాబ్ వస్తోందని మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే నాని ఎద్దేవా చేశారు. యువతకు ఉద్యో గాలు ఎంత మందికి ఇచ్చా రని, అలాగే నిరుద్యోగ భృతిని ఒక్కోక్కర్కరికిరూ. 3వేలు అందజేస్తామ ని, చివరకూ మూడు నెలల్లో మరల ఎన్నికలు వస్తున్నా యని చెప్పి, ఒక్కోకక్కరికి రూ. ఐదు వందలు చోప్పున అది కూడా లక్ష తొంభై షరుతులతో కొద్దిమందికి మాత్రమే అందిస్తున్నది. ముఖ్యంగా యువత గమనించాలని పేర్కొన్నారు. మరల ఏవో మాయ మాటలను చెప్పే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని, ఈ సారి రాష్ట్ర ప్రజలు ఎవ్వరూ బాబు ఇచ్చే మోసపూరితమైన హమీలను నమ్మె స్థితి లేరని అన్నారు. యువత సంక్షేమం, మహిళ సంక్షేమం ఒక్క వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి అధికారంలోనే సాధ్యపడుతోందని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ బలంగా నమ్ముతున్నారని పేర్కొన్నారు. అనంతరం ఇటీవల వైసీపీ పేరిట నిర్వహించిన 83మంది క్రికెట్ టిమ్ జట్టులకు క్రికెట్ కిట్టులను అందజేశారు. రానున్న ఎన్నికలలో యువ త ఓటర్లదే కీలక పాత్ర అని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే జగన్మోహన్‌రెడ్డి అధికార పార్టీని మనందరం గెలుపుంచుకోవాలని యువతకు ఎమ్‌వీవీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా టేడ్ర్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బదీన్రాథ్, సిటీ యూత్ అధ్యక్షులు కొండ రాజీవ్, పారిశ్రామిక ప్రాంతం యూత్ అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్, వైకాపా 45నుంచి 49వ వార్డుల అధ్యక్షులు గుండపు నాగేశ్వరరావు, పిలక రామ్మోహ న్‌రెడ్డి, కేబుల్ వాసు, జీ కృష్ణ, పుర్రె సురేష్‌యాదవ్, నాయకులు దాడి సత్యనారాయణ, పిల్లా కన్నాబాబు, అంగ రాంప్రసాద్, మళ్ల ధనలత, నూకరెడ్డి, బీశెట్టి గణేష్ పెద్దఎత్తున యువకులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా హెరిటేజ్ డైరీ



**అచ్చుతాపురం, న్యూస్‌లీడర్:** అచ్యుతాపురం మండల కేంద్రం ముసలమ్మ పాలెం గ్రామంలో. హెరిటేజ్ పాడి రైతు. కిల్లాడి అప్పలనర్స మరణించగా ఆ కుటుంబ సభ్యులకు హెరిటేజ్ మేనేజర్ కూంద్రపు. శేషు రూ.25.వేలు చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లాలో అన్ని డైరీ కంటే అధిక రేట్లు ఇస్తూ రైతులకు ఎల్లప్పుడూ అండగా హెరిటేజ్ డైరీ ఉంటుందని ఆయన తెలుపుతూ ఎటువంటి ప్రీమి యం చెల్లించకుండా పాడిరైతులు ప్రమాదంలో చనిపోతే 2 లక్షల రూపా యలు అంగవైకల్యం పొందిన వారికి 2 లక్షల రూపాయలు సహజ మరణానికి 25. వేల రూపాయలు. పశువుల ఇన్సూరెన్స్ కి సబ్సిడీ హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో అందరికీ చేయూత ఇస్తుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో దొర కొండడు సన్ని బాబు అచ్చిబాబు రమణ పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఆవశ్యకతను చాటి చెప్పిన సిక్కోలు విద్యార్థులు

శ్రీకాకుళం : ఓటు హక్కు ఆవశ్యకతను సిక్కోలు విద్యార్థులు ఘనంగా చాటి చెప్పారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రికార్డు నెలకొల్పారు. 8,323 మంది 'రెడీ టు ఓట్' అంటూ ఆంగ్ల అక్షరాల ఆకృతిని ఆవిష్కరించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమం ఆకట్టుకుంది. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన 8323 మంది విద్యార్థులతో 'రెడీ టు ఓట్' ఆంగ్ల అక్షరాల నమునా రూపకల్పన చేశారు. ఓటు హక్కు విలువను చాటి చెప్పాలనే తమ ప్రయత్నానికి మంచి పేరు వచ్చిందని విద్యార్థులు సంతోషం వ్యక్తంచేశారు.

కళాభారతిలో జరిగిన త్యాగరాజు ఆరాదన ఉత్స వాల్లో పాల్గొని గీతాలు ఆలపిస్తున్న గుమ్మా శ్రీదేవి, పంతుల ఆరుణ, పంతుల ఉష, వీరంతా ఒకే కుటుంబ సభ్యులు కావడం విశేషం.
– న్యూస్‌లీడర్ , విశాఖపట్నం



# పంచగ్రామాల భూసమస్య పరిష్కరించాలి



**విశాఖపట్నం, న్యూస్‌లీడర్:** సింహాద్రి అప్పన్న పంచగ్రామాల భూసమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మరొక సారి రైతులు రోడ్ ఎక్కారు. 20 ఏళ్లుగా సాగుతున్న ఈ సమస్య పరిష్కారం కోరుతూ 48 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవంగా బాసిల్లుతున్న సింహాచలం సింహాద్రి అప్పన్న భూసమస్యను పరిష్కారం కోరు తూ, ప్రజా రైతు సంక్షేమ సంగం దీక్ష చేపట్టింది. 48 గంటల నిరాహార దీక్షను చేపట్టింది. ఈ పంచగ్రామాల భూసమస్య 20 ఏళ్లుగా నలుగుతోందని, ప్రభుత్వాలు ఎన్ని మారినా పరిష్కారం చూపక పొగ మరింత జఠిలమైందని రైతులు, సిపిఎం నాయకులు ధ్వజమెత్తారు. 2014లో అధికారంలోకి వోచిన తెలుగుదేశం ప్రభుత్వం 100 రోజు లలో పరిష్కరిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి 5ఏళ్లుగ`డుస్తున్నా ఇంతవరకు పరిష్కరించలేదని దుయ్యబట్టారు. అదేవిధంగా దేవస్థానానికి 1996,97 లో ఇచ్చిన రైత్వారి పట్టాను వెంటనే రద్దు చేయాలని, నిర్మా ణాలను అమ్మకా లను అనుమతించాలని, 275 సర్వే లో అందరికి ఇళ్ల పట్టాలను ఇవ్వాలని రైతులు డిమాండ్ చే శారు. అల కాని పక్షంలో రేపు జరగబోయే ఎన్నికలలో టీ డీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చ రించారు.

# రైల్వే జోన్ ఇవ్వని బీజేపీని బంగాళాఖాతంలో కలపండి

- రైల్వే జోన్ సాధన సమితి
- జనఘోష పేరిట విశాఖలో ప్రారంభమైన రైలు యాత్ర

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్:** ఏపీకి ప్రత్యేక హోదా కేటాయించడంతో పాటు విభజన చట్టం హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉత్తరాంధ్ర చర్చ వేదిక ఆధ్వర్యంలో రైలు యాత్రను చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం విశాఖ రైల్వే స్టేషన్ నుండి ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఆందోళనకారులు ఢిల్లీకి బయలుదేరారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి, విభజన హామీలు అమలు చెయ్యని బీజేపీని రానున్న ఎన్నికలలో బంగాళాఖాతంలో కలపాలని విశాఖ రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్ సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణమూర్తి ప్రజానీకానికి విజ్ఞప్తి చేసారు. ఆదివారం ఉదయం అల్లిపురంలో గల సీపీఐ కార్యాల యం నుండి రైల్వే స్టేషన్ 8వ నెంబర్ ప్లాట్‌ఫాం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.



విశాఖ రైల్వే స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న జనఘోష నేతలు



స్టేషన్ రోడ్డులో ర్యాలీగా వెళుతున్న సీపీఐ, సీపీఎం, ఇతరపార్టీ నేతలు

జన రైల్ గోష నిర్వహిస్తున్న మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణకు సీపీఐ నుండి సంపూర్ణ సంఘీభావాన్ని మద్ద తును ప్రకటించారు. అనంతరం మాట్లాడు తూ ఈ ఆఖరి బడ్జెట్‌లోనైన విశాఖ రైల్వే జోన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ఈ హామీలన్నీ ఇచ్చి తీరాలన్నారు. అధికా రంలోకి వచ్చి న తరువాత హామీలు తుంగలో తొక్కి ఉత్తరాంధ్ర ప్రజలను మరి ముఖ్యంగా విశాఖ జిల్లా ప్రజలను మో సం చేశారని అన్నారు. మాజీ మంత్రి కొణ తాల రామకృష్ణ ఉత్తరాంధ్ర చర్చా వేదిక తరుపున ఈనెల 29, 30, 31, తేదీలలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహిస్తున్న ఈ పోరాటంలో సీపీఐ తరుపున తాను స్వ యంగా పాల్గొంటానని తెలిపారు. ఈ ఆఖరి వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లోనైనా పైహామీ లు అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో సీపీఐ జిల్లా నగర కార్యదర్సులు బాలేపల్లి వెంకట రమణ, ఎం. పైడిరాజు జిల్లా, నగర సహాయ కార్యదర్సులు జె.వి.ప్రభాకర్, జె.డి.నాయుడు, కార్యవర్గ సభ్యులు ఎ.విమల, రాజన దొరబాబు, ఎం.రాజబాబు, అర్.శ్రీను, జి.రాంబాబు, ఎస్.కె.రెహ్మాన్, కె.లక్ష్మణరావు, బి.ప్రశాంత్, సీహెచ్ గురు మూర్తి, వై.త్రినాధ్, జి.రవిశేఖర్, ఏఐఎస్ఎఫ్, సీపీఐ నాయకులు, వివిధ రాజకీయ, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘా ల నేతలు, ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దక్షిణ వాణిజ్య విభాగం నవారత్నాల ప్రచారం

**వ్యాపారస్తుల మద్దతు కోరుతున్న సనపల రవీంద్రభరత్**



దక్షిణ నియోజక వర్గంలో ప్రచారం చేస్తున్న సనపల

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :** వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో దక్షిణ నియోజక వర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు సనపల రవీంద్రభరత్ మరియు వైస్సార్ కుటుంబ సభ్యులు 26వ వార్డు పరిధిలో గల వెలంపే ట,పలు దుంపళ్ళు సందు, తదితర వ్యాపారస్తుల మద్దతు కోరుతూ నవారత్నాలు గురించి వివరిస్తూ డాక్టర్ రమణమూర్తి గారిని గెలిపించాలని ఫ్యాన్ గుర్తుకు ఓట్ వేయమని కోరడం జరిగింది ఈ సందర్భంగా రవీంద్రభరత్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ వ్యాపారులు కాలుష్య కోరల్లో చిక్కుకుని వ్యాపారాలు సాగిస్తున్నారని తద్వారా అనారోగ్యానికి గురవుతున్నారన్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాకే వ్యాపారస్థుల జీవితాలు బాగుపడతాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో 26వ వార్డు అధ్యక్షులు అలుపన కనకరెడ్డి, 26వ వార్డు వాణిజ్య అధ్యక్షులు రమణ, బోనీ దేవా, సి హెచ్ శివ, సుర్యా ప్రసాద్, తమ్మినేని శ్రీనివాస్, ఈశ్వ రవు, బుజ్జి, కృష్ణ,ముఖ్యనాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## తిరుపతి మహాసభలకు విశాఖ జర్నలిస్టులు



విశాఖ రైల్వే స్టేషన్‌లో జర్నలిస్టులు

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :** తిరుపతిలో ఈ నెల 27నుండి మూడు రోజులు పాటు జరుగు మహాస భలకు విశాఖపట్నం నుండి జర్నలిస్టులు ఆదివారం బయలుదేరారు. హటియా నుండి బెంగుళూరు వెళ్లే ట్రైన్ లో వెళ్లా రు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. తిరుపతి మహా సభ లు జయప్రదం కోరుతూ నినాదాలు చేశారు. ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు నాయకత్వంలో ఇక్కడ నుండి తిరుపతి కి వెళ్లిన వారిలో పి. నారాయణ్.డి. రవికుమార్.ఏ. సాంబశివరావు.ఇరోతి ఈశ్వరరావు. బి. శివప్రసాద్. టీ. బంటయ్య.యమ్.ఏఎన్. పాత్రుడు. జి. కాంతారావు. సునీల్. ఎం. శ్రీనివాసరావు. శ్యామలరావు. ఆనంద్. జి. శ్రీనివాసరావు. కిరణ్. నాయుడు. కడలి ప్రసాద్. ఎన్. రామకృష్ణ. బొప్పన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయహో బీసీ సభకు తరలివెళుతున్న నేతలు



**విశాఖపట్నం,న్యూస్‌లీడర్** 37వ వార్డు నుండి రాజమండ్రి జై హెూ బీసీ బహిరంగ సభ కు బయల్దేరిన 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావ ఆధ్వర్యంలో రాజముండ్రిలో జరుగుతున్న జయహెూ బీసీ గర్జనకు తరలి వెళుతున్న వార్డు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు.




**గోపాపట్నం :** పశ్చిమ నియోజకవర్గం 66 68వ వార్డులకు చెందిన తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు బీసీ లందరూ రాజముండ్రిలో జరుగుతున్న జయహెూ బీసీ గర్జనకు తరలి వెళ్లారు



**మల్కాపురం** : స్ధానిక జీవీఎంసీ 45 నుండి 49వ వార్డు వరకు రాజమహేం ద్ర వరంలో జరుతున్న జయహో బిసీ సదస్సుబస్సులో తరలి వెళుతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు.

# అంధకారంలో జోన్6

- నెలలు తరబడి వెలగని వీధి లైట్లు
- ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోని అధికారులు
- దొంగల సంచారంతో ప్రజలు ఆందోళన
- చోద్యం చూస్తున్న జీవీఎంసీ విద్యుత్‌శాఖాధికారులు



**విశాఖపట్నం,న్యూస్‌లీడర్** మహావిశాఖనగరపాలక సంస్థ జోన్ 6 పరిధిలో వున్న పలు ప్రాంతాల్లో అధికారుల నిర్లక్ష్యనీడలు అలుముకున్నాయి. స్మార్ట్‌సిటీగా గొప్పలు చెప్పుకుంటున్న జీవీఎంసీ అనేక ప్రాంతాలను చిమ్మచీ కట్లో మగ్గిస్తుండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతు న్నారు. జోన్ 6 పరిధిలో కృష్ణరాయపురం, సేనాతివాని పాలెం, పురుషోత్తంపురం, వరలక్ష్మీనగర్, వేపగుంట తదితర ప్రాంతాల్లో గత కొన్ని నెలలుగా వీధి లైట్లు వెలగడం లేదు. ఏదో ప్రధాన రహదారిలో కాస్త వెలుతురు వుండేలా జాగ్రత్తలు పడుతున్న సంబంధిత అధికారులు వీధులోపల మాత్రం తొంగిచూడడం లేదు. దీంతో చీకటి పడితే చాలు ఆయా వీధుల్లో రహదారులు కూడా కనిపించవు. రాత్రి 10 గంటలు వరకు అక్కడ నివాసాలు వుండేవారి ఇళ్లల్లో వేసిన విద్యుత్ వెలుతురు ఆధారంగా కాస్త రాకపోకలు చేయగలిగినా, 10 దాటిన తరువాత అందరూ ఇళ్లలో విద్యుత్ దీపాలు ఆపేస్తే ఇక అంతా అంధకారమే. దీంతో రాత్రి వేళ ఈ ప్రాంతం చీకటి మయంగా మారింది. వీధిలో ఏదైనా కారణంతో ఒకటో,రెండో వీధి దీపాలు వెలగలేదంటే అర్థం వుందని కాని, ఇక్కడ విశేషమేంటంటే పూర్తిగా వీధిలైట్లన్నీ ఒకేసారి మొరాయించడం గమనార్హం. దీంతో వీధిపొడువునా చిమ్మచీకటే. రహదారి కనిపించక పలు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కుక్కలు, పలు క్రిమికీటకాదులు సంచారంతో ప్రజల్లో మరింత భయభ్రాంతులు చెందుతున్నారు. అడ్డదిడ్డ దారులు, ఎక్కడిపడితే అక్కడ గోతులు వుండడంతో రాత్రి వేళ వాహనచోదకులు, పాదచారులు ప్రమాదాలకు గురౌతున్నారు. వీధి లైట్లు వెలగించాలని విద్యుత్ విభాగం అధికారులు, సిబ్బందికి స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నెలల తరబడి నిరీక్షించడమే తప్పా, ఫలితం మాత్రం శూన్యమని పలువురు వాపోతున్నారు. ఉన్నతాధికారులు సైతం పరిశీలించకపోవడం, ఇక్కడ ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం విచాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోన్ 6 అధికారులు నామ్‌కే వాస్తేగా విధులు నిర్వర్తిస్తూ చేతులు దులుపుకుంటున్నారు తప్పా, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధిలేదన్న విమర్శలొస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈ ప్రాంతంలో చాలా కాలంగా దొంగతనాలు బెడద వుంది. పట్టపగలే అనేక చోరీలు కూడా గతంలో జరిగాయి. అయితే ఇప్పుడు ఈ ప్రాంతమంతా చీకటి మయం కావడంతో చోరుల పంట పండినట్టు అయింది. వీరి సంచారం ఇటీవల కాలంలో మరింత పెరిగింది. చీకటి అయితే చాలు ఇక్కడ నివాసముండేవారంతా దొంగల భయంతో హడలెత్తిపోతున్నారు. ఇలాంటి సందర్భంలో వీధిలైట్లు సక్రమంగా వెలిగేలా చేసి, ఇక్కడి ప్రజలకు బాసటగా నిలవాల్సిన విద్యుత్‌శాఖాధికారులు చోద్యం చూస్తుండడం గమనార్హం. జీవీఎంసీ ఉన్నతాధికారులు స్పందించి ఈ ప్రాంతంలో వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అగ్రిగోల్డ్ విషయంలో వైసీపీ చెప్పింది అక్షర సత్యం

- సీఐడీ బయటపెట్టిన 151 అక్రమ స్థిరాస్తులే ఇందుకు సాక్ష్యం
- బాధితుల పక్షాన వైసీపీ రాజీలేని పోరాటం
- అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ' విశాఖ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు నడింపల్లి కృష్ణంరాజు



**విశాఖపట్నం, న్యూస్‌లీడర్:** అగ్రిగోల్డ్ విషయంలో వైఎస్ఆర్‌సీపీ చెప్పిందని అక్షరాల నిజమైందని, ఇటీవల ఒక్క నెల వ్యవధిలోనే సీఐడీ బయటపెట్టిన 151 కోట్ల విలువైన స్థిరాస్తులే తార్కాణమని మాజీ కార్పోరేటర్," అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ' విశాఖ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు నడింపల్లి కృష్ణంరాజు పేర్కొన్నారు. ఆదివారం 'న్యూస్‌లీడర్'తో ఆయన మాట్లాడుతూ ప్రజాపక్షాన రాష్ట్ర ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచి పోరాటం చేస్తున్నారని ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన " అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ' నిర్వహిస్తున్న పోరాటాలు ఫలితంగా అగ్రిగోల్డ్ విషయంలో అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నాయని తెలిపారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన బాధితులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లుగా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ వచ్చిందని, అయితే " అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ' పోరాటంతో ఇప్పుడు దృష్టిసారించిందన్నారు. ఒకే నెలలో రికార్డు స్థాయిలో 151 స్తిరాస్తులను గుర్తించిందని, ఇది బాసట కమిటీ కృషి ఫలితమేనన్నారు. ఇటీవల ప్రభుత్వానికి, అధికార పార్టీకి అనుకూలంగా వుండే ఒక పత్రికలో ప్రచురితమైన కథనం, ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు కుటుంబరావు ప్రభుత్వ ప్రతినిధి హోదాలో చెప్పినవన్నీ అసత్యాలన్న నిజాన్ని కూడా స్వయంగా ఆ కథనమే తేల్చిందన్నారు. వైసీపీ ముందు నుంచీ చెబుతున్న లెక్కలకు కాస్త అటూ ఇటుగా ఉన్న గణాంకాలనే సదరు పత్రిక ప్రచురించిందని తెలిపారు. బాసట కమిటీ ఆందోళన చేపట్టడంతోనే రాష్ట్ర అధ్యక్షుడు లేళ్ళ అప్పిరెడ్డి ఈ లెక్కలను ఉటంకిస్తూ ప్రభుత్వంపై విరుచుకుపడడం జరిగిన ప్రతి సారీ కుటుంబరావు మీడియా ముందుకొచ్చారన్నారు. బాధితులు 10లక్షల లోపేనని బుకాయించడం విచారకరమన్నారు. వారి పచ్చ పత్రిక ప్రచురించిన ప్రకారమే 20 లక్షల మంది బాధితులు ఉన్నారని పేర్కొన్నారు. సీఐడీ చీఫ్ అమిత్ గార్గ్ స్వయంగా వెల్లడించిన మేరకు రాష్ట్రంలో 19లక్షల 43వేల మంది బాధితులున్నారని నడింపల్లి కృష్ణంరాజు వివరించారు. బాధితులకు 3965 కోట్ల 78 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. 5వేల రూపాయల లోపు డిపాజిట్ చేసిన వారికి 122 కోట్లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. 5 వేల నుంచి 10 వేల లోపు 2లక్షల 91వేల మంది బాధితులు ఉండగా... వారికి 241 కోట్లు చెల్లించాల్సివుందని తెలిపారు. 10వేల నుంచి 20వేల లోపు డిపాజిట్ చేసిన వారు 5లక్షల 89వేల మంది బాధితులు ఉండగా... వారికి 819 రూ.కోట్లు, 20వేల నుంచి 50వేల లోపు డిపాజిట్ చేసిన బాధితులు రూ.4లక్షల 16వేల 579 మంది ఉండగా... వారికి రూ.1417కోట్ల 14లక్షలు చెల్లించాల్సి వుందని తెలిపారు. 50వేల నుంచి లక్ష వరకు లక్షా 29వేల 887మంది బాధితులుండగా... వారికి 1013కోట్ల 40లక్షలు, ఆపైన డిపాజిట్ చేసిన 22,216మంది బాధితులకు 353 కోట్లు చెల్లిస్తే అసలిక అగ్రిగోల్డ్ సమస్యే ఉండదన్నారు. సీఐడీ చీఫ్ అమిత్ గార్గ్ బయట పెట్టిన అగ్రిగోల్డ్ ఆస్తుల వివరాలు పరిశీలిస్తే...రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 17,546 ఎకరాల భూమి, 2,88,000 చదరపు గజాల నివాస, వాణిజ్య స్థలం, అనంతపురం, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో 9189 సెంట్ల నివాస స్థలం, విజయనగరంలో 2840 చదరపు అడుగుల నిర్మాణం, మొత్తం 8 జిల్లాల్లో 2145 ప్లాట్లు - ఇవిగాక రాజధాని ప్రాంతంలోని హాయ్‌లాండ్ తదితర ఆస్తులు ఉన్నాయన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే వీటి విలువ 2150 కోట్లు అని తెలిపారు. మామూలుగా అయితే వాటి విలువ మార్కెట్ ధరకు మూడింతలు ఉంటుందనిఇవన్నీ ఒక్క ఏపీలోనే గుర్తించిన ఆస్తులు మాత్రమేనన్నారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా భారీగా ఆస్తులున్నట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. వాటి విలువను కూడా పరిగణనలోకి తీసుకుంటే అగ్రిగోల్డ్ ఆస్తులు అనూహ్యమన్నారు. ఇంకా బినామీ కంపెనీల ఆస్తులు దీనికి అదనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఇప్పటికే 212 ఆస్తులు వేలానికి సిద్ధం చేశామనీ అన్నారు. హైకోర్టు సిగ్నల్ కోసం ఎదురు చూస్తున్నామనీ అమిత్ గార్గ్ చెబుతున్నారని, అంటే ఇవన్నీ కోర్టుకు వెల్లడించిన ఆస్తులని తెలుస్తోందన్నారు. ఇంకా ప్రభుత్వ ప్రతినిధిగా కుటుంబరావు మీడియా సాక్షిగా చెప్పిన మేరకు కోర్టు దృష్టికి తీసుకెళ్లని ఆస్తులను కూడా సీఐడీ అధికారులు బహిర్గతం చేయాల్సి ఉందని తెలిపారు. ఇంతవరకు అగ్రిగోల్డ్ అసలు ఆస్తులు - అప్పులు లెక్కల నిగ్గు తేల్చకపోవడం గమనార్హమన్నారు. వెంటనే స్పందించకుంటే కోర్టుకు వెల్లడించని ఆస్తులను ప్రభుత్వ పెద్దలు అన్యాక్రాంతం చేసే ప్రమాదం పొంచి ఉందని నడింపల్లి హెచ్చరించారు. విలువైన ఆస్తులను తెలివిగా కారు చౌకగా కొట్టేసే బెడద సైతం ఉందని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం ఆయా ఆస్తులను టేకోవర్ చేసుకోవాలని, తద్వారా బాధితులకు సంపూర్ణ న్యాయం చేయాలన్నారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వాస్తవాలను బహిర్గతం చేయాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్గం ఏ లెక్కన 250 కోట్లు కేటాయించిందో సీఎం సెలవీయాలని కోరారు. ఎంత మొత్తం డిపాజిట్ చెల్లింన వారికి...ఏ ప్రాతిపదికన వాటిని సర్దుబాటు చేస్తారో కూడా ముందే చెప్పాల్సి వుందన్నారు. అప్పుడే బాధితుల్లో నెలకొన్న భయాందోళనలు తగ్గి, మానసిక స్థైర్యం పెంపొందుతారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల చెమటని,వారి రక్తంతో తడిసిన సొమ్ముతో కొనుగోలు చేసిన విలువైన అగ్రిగోల్డ్ ఆస్తుల్లో ఒక్క గజంపై కన్నేసినా... సహించేది లేదని నడింపల్లి కృష్ణంరాజు హెచ్చరించారు. దీనిపై 'అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ' మరిన్ని పోరాటాలు చేసేందుకు కూడా వెనుకాడదన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని , ఎలాంటి అక్రమాలు చోటుచేసుకున్న, బాధితులను మభ్యపెట్టి కాలయాపన చేసేందుకు యత్నించినా 'అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ' సహించేది లేదని హెచ్చరించారు. బాధితుల్లో చివరి వ్యక్తి వరకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తునే వుంటామని నడింపల్లి కృష్ణంరాజు స్పష్టం చేశారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
# ఎడిటోరియల్
పంచాంగం
శ్రీ విళంబి నామ సంవత్సరం,
ఉత్తరాయనం,
హేమంత ఋతువు
పుష్య మాసం
బహుళ పక్షం
అష్టమి మ. 2-31 వరకు
స్వాతి మ.2-25 వరకు
వర్జ్యం రా. 8-14 నుండి 9-53 వరకు
దు.ము: మ. 12-19 నుండి 1-18 వరకు
పు.దు.ము. మ. 2-31 నుండి 3-33 వరకు
రా.కా: ఉ.7-52 నుండి 8-24 వరకు

విశాఖపట్నం
సోమవారం 28-1-2019


## ప్రియాంకం

ఎట్టకేలకు తాను బ్రహ్మాస్త్రంగా భావిస్తున్న ప్రియాంకను కాంగ్రెస్ పార్టీ బయటకు తీసింది. రోజురోజుకూ మోడీ గ్రాఫ్ పడిపోతున్నంత మేర కాంగ్రెస్ గ్రాఫ్ పుంజుకోవాలన్న తపన, మరోవైపు రాష్ట్రాల స్థాయిలో ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌కు అతీతంగా ఎన్నికల యుద్ధానికి సిద్ధ మవుతుండడంతో కాంగ్రెస్‌కు ప్రియాంకను బరిలోకి దింపడం అని వార్యమైంది. ముఖ్యంగా, కేంద్రంలో అధికారానికి కీలకమైన 80 పార్లమెంటు స్థానాలు కలిగిన ఉత్తర ప్రదేశ్‌లో తమను కనీసం సంప్రదించకుండా ఎస్పీ, బీఎస్పీలు జట్టుకట్టి తమ ముఖాన ముష్టి వేసినట్టుగా కేవలం రెండ్లు సీట్లు కేటాయించడంతో కంగుతున్న కాంగ్రెస్ ఆమెకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా తూర్పు ఉత్తరప్రదేశ్ బాధ్యతలు అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రియాంకాగమనం కాంగ్రెస్ శ్రేణులను కొంత ఉత్సాహపరచగలిగినప్పటికీ ఎన్నికల యుద్ధంలో ఏ మేరకు తోడ్పడగలదన్న దానిపై అనేక సందేహాలున్నాయి.ప్రియాంక కేంద్రీకరణ అంతా ఉత్తరప్రదేశ్‌కు పరిమితం కానున్న దృష్ట్యా అక్కడి తీవ్ర అననుకూల పరిస్థితులను ఆమె ఏ మేరకు చక్కదిద్ది పార్టీకి విజయం చేకూర్చగలరన్నది ప్రశ్న. మన దేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచీ కాంగ్రెస్ పార్టీకి ఉత్తరప్రదేశ్ గుండెకాయ లాంటిది. ఈ దేశ ఎన్నికలలో కుల సమీకరణాల కీలకాన్ని అర్థం చేసుకున్న కాంగ్రెస్ అధినేతలు 85 పార్లమెంటు స్థానాలతో కూడిన ఉమ్మడి ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పరచుకున్నారు. ఉమ్మడి ఉత్తరప్రదేశ్‌లో భూ ఆధిపత్యం కలిగిన బ్రాహ్మణుల జనాభా 14.70 శాతం. ముస్లింలు 19.03 శాతం కాగా, ఎస్సీలు 21.1 శాతం. బ్రాహ్మణుల నాయకత్వంలో 'బ్రాహ్మణ- ముస్లీం- దళిత' కలయికతో 50.4 శాతం ఓట్ బ్యాంకును ఏర్పరచుకున్న కాంగ్రెస్ పార్టీకి 1980వ దశకం వరకూ ఉత్తరప్రదేశ్‌తో పాటు దేశంలోనే తిరుగులేకుండా పోయింది. దేశమంతా కాంగ్రెస్ ప్రభంజనం వీచి జనతాపార్టీ అధికారంలోకి వచ్చినా అది మూన్నాళ్ల ముచ్చటే.. తిరిగి అధికారం కాంగ్రెస్ చేతికొచ్చింది. కాగా, సంఘ్ పరివార్ శక్తులు రామజన్మ భూమి ఉద్యమయత్నాలు చేస్తున్న తొలినాళ్లలో వారికి అవకాశం ఇవ్వకూడదని తలపోసిన నాటి ప్రధాని రాజీవ్ గాంధీ 1986లో వివాదాస్పద 'రామజన్మ భూమి- బాబ్రీ మసీదు' తాళాలు తొలగించి పూజలకు అనుమతినివ్వడంతో ముస్లిం ఓట్‌బ్యాంకు దూరమై మొదటి వేటు పడింది. 1989 ఎన్నికల్లో అప్పటికే ఓబీసీల సారథ్యంలో బలం పుంజుకుంటూ ఉన్న జనతాదళ్‌కు ముస్లిం ఓటు తోడవ్వడంతో కాంగ్రెస్ పతనం ప్రారంభమయ్యింది. అప్పటికే రామజన్మభూమి సమర్ధకులలో అత్యధికులైన అగ్రకులస్తులు బీజేపీ చెంత చేరారు. హీనమైన కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం ఎంచుకోవడం అనివార్యమై దళితులు బీఎస్పీని సృష్టించుకున్నారు. ఈ ఓట్ల పునస్సమీకరణ 1992 బాబ్రీ మసీదు కూల్చివేతతో పూర్తయి కాంగ్రెస్‌పార్టీ యూపీలో పూర్తిగా మునిగిపోయింది. లౌకికవాదులు కాంగ్రెస్‌కు దూరమయ్యారు. ఇక అప్పటి నుంచీ ఇప్పటి వరకూ యూపీ ఎన్నికల యుద్ధరంగాన్ని ఎస్పీ, బీఎస్పీ, బీజేపీ ఆక్రమించగా కాంగ్రెస్ నామ మాత్రంగా మిగిలిపోయింది. 2014 పార్లమెంటు ఎన్నికలలో 7 శాతం ఓట్లతో కేవలం రెండు (అమేథీ- రాహూల్, రారుబరేలి- సోనియా) సీట్లకే పరిమితమయిందంటే దాని దీనస్థితి అర్థంచేసుకోవచ్చు. ఇప్పుడు తాము జారవిడుచుకున్న వర్గాలను తిరిగి దగ్గర చేర్చుకునే మౌలిక విధానాలను ప్రకటించకుండా వ్యక్తి ప్రతిష్ట మీద ఆధారపడి పూర్వవైభవాన్ని పొందాలనుకోవడం అత్యాశే అవుతుంది.

# హ్యాక్‌థాన్..బ్లాక్‌చైన్ టెక్నాలజీ

## ఇంజినీరింగ్ విద్యార్థుల మధ్య మేథో పోటీ

**ఇంజినీరింగ్ విద్యా ర్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణల కు శ్రీకారం చుట్టే విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొం దించడమే లక్ష్యంగా వివిధ ఐటీ కంపెనీలు ఇంజినీరింగ్ విధ్యార్థులకు నిర్వపించే పోటీలనే హాక్‌థాన్ అంటారు. ఇటీవలే మన వైజాగ్ లో జరిగిన ఫిన్‌టెక్ ఫెస్టివల్‌లో కూడా ఈహాక్‌థాన్ పోటీలు జరిగాయి. ఫిన్ హాక్‌థాన్ పేరిట దేశ విదేశాల్లో వన్ మిలియన్ డాలర్ చాలెంజ్ పేరిట పోటీలను నిర్వహిం చింది. సుమారు వెయ్యి స్టార్టప్ బృందాలు ఈ పోటీల్లో పాల్గొ నేందుకు దరఖాస్తు చేయగా 400 విద్యార్థి బృందాలు పోటీపడ్డాయి. వీటిలో అత్యు త్తమ ప్రదర్శన చూపిన 40 బృందాలను ఎంపిక చేశారు తాజాగా ఇలాంటి హాక్‌థాన్ పోటీలలోనే అత్యంత విలువైన బ్లాక్‌చైన్ టెక్నాలజీ కనుగొనబడింది.**




**బ్లాక్‌చైన్ టెక్నాలజీ అంటే..**

ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏదోరకంగా హ్యాకింగ్ చేసే సైబర్ నేరగాళ్లను అడ్డుకునేదెలా? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానమే బ్లాక్‌చైన్ టెక్నాలజీ. హ్యాకింగ్ ప్రమాదం నుంచి రక్షణ కల్పించే, సైబర్ నేరగాళ్లకు కొరకరాని కొయ్యగా ఉండే సాంకేతిక పరిజ్ఞానమిది. ప్రతి పనిలో టెక్నాలజీ వినియోగం సర్వసాధారణంగా మారిన ఈ తరుణంలో ఆ సాంకేతికతకు సైబర్ ఎటాక్స్ వల్ల ఎలాంటి ప్రమాదం లేకుండా చూడటాన్నే బ్లాక్ చైన్ టెక్నాలజీగా అభివర్ణిస్తారు. బ్లాక్ చైన్ టెక్నాలజీతో విశ్వసనీయత, కచ్చితత్వం పెరుగుతాయి. ఈ టెక్నాలజీతో మోసాలను అరికట్టంవచ్చు. లావాదేవీలపై బ్లాక్ చైన్ టెక్నాలజీ పూర్తి నియంత్రణ కలిగి ఉంటుంది. భూ రికార్డులు, ఓటింగ్ రికార్డులు, ఆరోగ్యపరమైన రికార్డులు.. లాంటివన్నీ.. బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా సురక్షితంగా ఉంటాయి' వివిధ దశల్లో వాడే కీలకమైన డాక్యుమెంట్లను బ్లాక్ చైన్ టెక్నాలజీతో భద్రపరుచుకోవచ్చు.

పారదర్శకతను ఈ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అందరికీ అందుబాటులోకి తెస్తుంది. ఇంకోలా చెప్పాలంటే దొంగ చేతికి తాళమిస్తే చోరీలు జరగవన్నట్లు ఈ టెక్నాలజీలో సమాచారం అందరివద్దా ఉంటుంది. ఎవరు మోసం చేయాలన్నా నిమిషాల్లో అందరికీ తెలిసిపోతుంది. అంటే కంపెనీ, బ్యాంకు లేదా ఏ సంస్థలోనైనా లావాదేవీల నమోదుకు ఉండే పుస్తకాలు (లెడ్జర్స్) ఉంటాయి. లెక్కలు రాసేందుకు జనరల్ లెడ్జర్, అమ్మకాల నమోదుకు సేల్స్ లెడ్జర్, కొనుగోళ్లకు సంబంధించి పర్చేసింగ్ లెడ్జర్ ఇలా ఉంటాయి. బ్లాక్ చెయిన్ టెక్నాలజీలో అన్ని లెడ్జర్లు అందరివద్దా అందుబాటులో ఉంటాయి. టెక్నికల్ భాషలో డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ అన్నట్లు. ఈ విభాగాల్లో దేనిలో ఏ చిన్న లావాదేవీ జరిగినా ఆ సమాచారం అందరికీ చేరుతుంది. అందరూ ఆమోదిస్తేనే ఆ లావాదేవీ ముందుకు సాగుతుంది. ఈ లావాదేవీల్లో సరుకులు అమ్మినవారితో పాటు కొనుగోలు చేసిన వారు కూడా ఈ నెట్‌వర్క్‌లో భాగంగా ఉంటారు. వారికి సంబంధించిన లావాదేవీలు ఎలా ముందుకెళ్తున్నాయో ఎప్పటికప్పుడు వీరికీ తెలుస్తుంటుంది. ఒకవేళ బ్యాంక్, కంపెనీ వాళ్లందరూ కుమ్మక్కై ఏదైనా ఫ్రాడ్ చేయాలనుకున్నా.. వీరికీ ఆ విషయం తెలిసిపోతుంది కాబట్టి చేయలేరన్నమాట!

**సర్వర్ ఒకే చోట ఉండదు**

సాధారణంగా హ్యాకర్లు సర్వర్‌ను హ్యాక్ చేస్తారు. ఆ సర్వర్‌లో నిక్షిప్తమై ఉన్న సమస్త సమాచారాన్ని తస్కరిస్తారు.సర్వర్ ఒకటే, ఒకచోట ఉండటమే దీనికి మూలం. బ్లాక్‌చైన టెక్నాలజీలో సర్వర్ ఒకటే ఉండదు. హ్యాక్ చేయాలంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆసర్వర్లన్నిం టినీ ఒకేసారి హ్యాక్ చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడిప్పు డే ఈ సాంకేతిక పరిజ్ఞానం ప్రాచు ర్యంలోకి వస్తోంది.

**ఎవరి సృష్టి ఇది..**

బిట్‌కాయిన్ల గురించి తెలుసు కదా..! వాటి కోసమే ఈ టెక్నాలజీ వచ్చింది. సటోషీ నకమోటో పేరుతో కొందరు టెకీలు దీన్ని అభివృద్ధి చేశారు. అయితే అవగాహన పెరుగు తున్న కొద్దీ ఈ టెక్నాలజీని అన్ని రంగాల్లో ఉపయో గించొచ్చని నమ్మకం కలుగుతోంది. నిపుణుల అంచనా ప్రకారం.. ఇది ఇంకోరకమైన ఇంటర్నెట్. సమాచారం కోసం సామాన్యుడు ఎలా ఉపయోగించుకుంటున్నా డో.. అచ్చం అలాగే బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ద్వారా అన్ని లావాదేవీలను సులువుగా ఎలాంటి మోసాలకు తావులే కుండా జరుపుకోవచ్చునని నిపుణులు అంటున్నారు.

**ఉపయోగాలు ఇవీ...**

బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ అన్ని రంగాలకూ ఉపయో గకరమే. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ నుంచి ప్రభుత్వాలను నిర్ణయించే ఓటింగ్ వరకూ అన్నింటిలోనూ దీన్ని ఉప యోగించొచ్చు. ఇది పారదర్శకత, నమ్మకాన్ని కలిగి స్తుంది. మోసాలకు తావుండదు. అందరి అంగీకారం తోనే ఏ వ్యవహారమైనా నడు స్తుంది. అధికారులు, లేదా రాజకీయ పార్టీల ఇష్టాఇష్టాలతో పని లేకుండా సంక్షేమ పథకాలు ప్రభుత్వాల నుంచి నేరుగా లబ్ధిదారులకు అందుతాయి. బ్లాక్‌చె యిన్ టెక్నాలజీకి సంబంధించిన స్మార్ట్ కాంట్రాక్టును ఉపయోగించుకుని ఆస్తి కొనుగోలు చేస్తే దానికి సంబంధించిన అన్ని వివరాలు స్పష్టంగా ఉంటాయి. సమాచార భద్రతకు ఢోకా ఉండదు. కొన్న వ్యక్తి ఎవరో.. అమ్మిన వారు ఎవరో కూడా తెలియదు. లావాదేవీలు జరిపేవారందరూ ఇక్కడ సమాన భాగ స్వాములు. ఫలితంగా అధికారం అం దరికీ అందు బాటులో ఉంటుంది. ఎవరూ దుర్విని యోగం చేసేందుకు వీలుండదు.

**ఒక్కో లావాదేవీ.. ఒక బ్లాక్!**

ఈ టెక్నాలజీ పేరు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ. బ్లాక్ అంటే ఒక భాగం. ప్రతి లావాదేవీ.. అందులో భాగమైన వారందరి వివరాలు ఒక్కో బ్లాక్‌గా ఏర్పడతాయి. ఒకవేళ ఈ బ్లాక్‌లో ఉన్నవారితో ఇంకో లావాదేవీ జరిగిందనుకోండి. అది మునుపటి బ్లాక్‌కు అనుబంధంగా ఇంకో ప్రత్యేకమైన బ్లాక్‌గా ఏర్పడుతుంది. ఇలా బ్లాక్‌లన్నీ వరుసగా ఒక చెయిన్ మాదిరిగా ఏర్పడతాయి. మొత్తం చెయిన్‌లో దేంట్లో మార్పులు జరిగినా అది ఆ లావాదేవీ నమోదైన బ్లాక్‌లో నమోదవుతుంది. పది నిమిషాలకు ఒకసారి బ్లాక్‌లలోని వివరాలు నెట్‌వర్క్‌లో ఉండే అందరి కంప్యూటర్ల లోకి చేరి లావాదేవీలన్నీ సక్రమంగా ఉన్నదీ లేనిదీ సరి చూసుకుంటాయి. ఏదన్నా తేడా వస్తే.. ఆ విషయాన్ని నెట్‌వర్క్‌లో ఉన్న వారందరికీ తెలియజేస్తాయి.

**ఇవి రెండు రకాలు..**

పబ్లిక్ బ్లాక్ చెయిన్ అంటే అందరికీ అందుబాటు లో ఉంటుంది. ప్రభుత్వాలు, ప్రజలకు సంబంధించిన లావాదేవీలను నమోదు చేసుకునేందుకు ఏర్పాటు చేసుకునేవి. రెండోది ప్రైవేట్ కంపెనీలు, వ్యక్తులు, సంస్థలు ఏర్పాటు చేసుకునేవి.

## సత్యవ్రతులు

లోకంలో అలవోకగా అసత్యం చెప్పే వాళ్లే గాక, సత్యం చెప్పడానికి సాహసం చూపే వాళ్లూ వున్నారు. సత్యం అంటే ఉన్న దాన్ని ఉన్నట్లుగా చెప్పడం. లేనిదా న్ని ఉన్నట్లు చెప్పినా, ఉన్న దాన్ని లేనట్లు చెప్పినా అది సత్యం అనిపించుకోదు. సత్యం చెప్పే వాళ్లు సత్యసం ధులు. సత్యాన్ని వ్రతంగా గలిగిన వాళ్లే సత్యవ్రతులు.

అసత్తు నుంచి సత్తులోకి ప్రయాణించాలని ఉప నిషత్తులు ప్రబోధిస్తున్నాయి. ఇక్కడ అసత్తు అంటే సత్యం కానిదని అర్థం. ఈ ప్రపంచం సత్యం కానిది. కనుక దాని నుంచి బయట పడాలని, బయట పడి సత్యస్వరూపుడైన పరమాత్మను చేరుకోవాలని దాని ఉద్దేశ్యం. అందుకే, వేదం సత్యం వద (సత్యాన్నే చెప్పాలి) అంటుంది. మనస్సు పరిశుద్ధమయ్యేది సత్యం వల్లనే. మనస్సు పవిత్రంగా ఉన్నప్పుడే మన వాక్కు సత్యమవుతుంది. మనస్సు, వాక్కు, కర్మ అనే త్రికరణాలు సత్యస్పర్శతోనే పవిత్రమవుతాయి. సత్యం కఠినంగా ఉంటుందని అబద్ధం చెప్పవలసిన పని లేదు. సత్యం చెప్పాలనుకున్నప్పుడు ఎన్ని కష్టాలెదురైనా సత్యవంతు డు వెనుకాడడు. అందుకు సత్య హరిశ్చంద్రుడినే ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అసత్యం తాత్కాలికంగా సుఖ పెట్టవచ్చు. కానీ, కాలాంతరంలో కష్ట పెడుతుంది. కనుకనే పాపపంకిలాల నుంచి బయట పడాలనుకునే వాళ్లు సత్యాన్నే ఆశ్రయిస్తారు. మనం సత్యం పట్ల శ్రద్ధ కలిగిన వాళ్లమైతే, మన శత్రువులు కూడా మన మాటలు వినక తప్పదు. ఏదో ఒకరోజు వారు మారక తప్పదు కూడా. సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్ అంటే చెప్పవలసిన సత్యాన్ని ప్రియం (ఇష్టం)గా చెప్పాలనే కాని, ప్రియంగా చెప్పలేనప్పుడు అసత్యాన్ని చెప్పాలని కాదు.

కొన్ని సమయాల్లో అబద్ధం చెప్పవచ్చుననే మాటలు వింటుంటాం. కానీ, అబద్ధం తాత్కాలికంగా ఉపశ మనం కలిగిస్తుందే కానీ విజయానికి తావివ్వదు. శ్రద్ధ యా సత్యమాప్యతే అని యజుర్వేదం. శ్రద్ధతోనే సత్యా న్ని వశం చేసుకోగలుగుతాం. శ్రద్ధ అంటే సత్యం పట్ల నిష్ఠ అని అర్థం.

సత్యం చెప్పడం వల్లనే జబాల పుత్రు డైన సత్యకాముడు గౌతమునికి పరమ శిష్యుడయ్యాడు. బ్రహ్మవేత్తగా కీర్తి పొందాడు. మాటమీద నిలిచిన వాడు కనుకనే శ్రీ రాముడు మానవకోటికి ఆదర్శమయ్యాడు.

అబద్ధం ఆడకపోతే బతకలేమనే భావన పిరికివాళ్లది. కష్టం కలుగుతుందని, నష్టం వస్తుందని అను కోవడం వట్టి భ్రమ మాత్రమే. ఒకవేళ సత్యం చెప్పడం వల్లనే కష్టాలు కలుగుతాయనుకుంటే, ఇప్పటికి భూమ్మీద సత్యం చెప్పేవాళ్లెవరూ ఉండేవాళ్లు కాదు.

అందరూ అబద్ధాలకోరులుగా మిగిలిపోయేవారు. సత్యమహిమ వల్ల దు:ఖం నశిస్తుంది. సత్యజ్ఞానం వల్ల మననుంచి చెడు దూరమవుతుంది. యథార్థజ్ఞానమే దు:ఖ విముక్తి కి తోడ్పడుతుంది. సత్య సంభాషణ, సత్యాచరణ మోక్షా నికి దారిచూపే దివిటీలు. సత్యమేవ జయతే, నా నృతమ్ అని ముండకోపనిషత్తు ప్రబోధిస్తుంది. సత్యానికే జయం తప్ప, అసత్యానికి జయం లేదని దాని భావం.

## దిన ఫలాలు

**సోమవారం -28-1-2019**

మేషం: ఉద్యోగస్తుల పదోన్నతికి మరికొంత సమయం పడుతుంది. భేషజాలకు పోయి విపరీతంగా వ్యయం చేస్తారు. మీ అభిప్రాయాల వ్యక్తీకరణకు అవకాశం లభిస్తుంది.

**వృషభం:** పత్రికా సిబ్బందికి తప్పులు దొర్లే ఆస్కారం ఉంది. వాహనచోదకులకు ఏకాగ్రత ముఖ్యం. ప్రతిభకు తగిన గుర్తింపు, పురస్కారాలు అందుకుంటారు.

**మిధునం:** ఫైనాన్స్ వ్యాపారులకు ఒత్తిడి అధికం. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కుంటారు. ఉద్యోగ రీత్యా దూరప్రయాణాలు అనుకూలిస్తాయి.

**కర్కాటకం:** మీ శ్రీమతి సలహా పాటించడం వలన మేలే జరుగుతుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుండి ఒత్తిడి, చికాకులను ఎదుర్కుంటారు. బ్యాంకు పనులు చికాకు కలిగిస్తాయి.

**సింహం:** ఉద్యోగస్తులకు కొత్త అధికారులతో సాన్నిత్యం నెలకొంటుంది. ఇతరుల స్థితిగతులతో పోల్చుకుని నిరుత్సాహం చెందుతారు. పాత రుణాలు తీరుస్తారు.

**కన్య:** వృత్తులు, ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉండగలవు. క్యాటరింగ్ రంగాల్లోవారు పనివారితో ఇబ్బందులు

**తుల:** రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగస్తులకు పై అధికారుల నుండి ఒత్తిడి, చికాకులను ఎదుర్కుంటారు. రవాణా, ప్రకటనలు, విద్యా రంగంలోని వారికి శుభప్రదంగా ఉంటుంది.

**ధనస్సు:** సతీసమేతంగా ఒక పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఉద్యోగరీత్య దూరప్రయాణాలు అనుకూలిస్తాయి.

**మకరం:** ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఇతరులపై ఆధారపడక స్వయం కృషినే నమ్ముకోవ డం మంచిది. రాజకీయనాయకుల పర్యటనల్లో ఇబ్బందులు.

**కుంభం:** ధనం ఎవరికైనా ఇచ్చినా తిరిగి రాజాలదు. కానివేళలో బంధువులరాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ అభిరుచులకు తగిన విధంగా కుటుంబ సభ్యులు మసలుకుంటారు.

**మీనం:** స్త్రీలకు అకాలభోజనం వలన ఆరోగ్యంలో ఇబ్బందులు తప్పవు. తొందరపడి వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. వైద్యులకు ఏకాగ్రత, మెళకువ చాలా అవసరం.

# ఆర్మీ డేర్‌డెవిల్స్‌లో ఓ మహిళ!



ఈ ఏడాదితో డేర్‌డెవిల్స్ టీమ్ 84 యేండ్లు పూర్తిచేసుకోనున్నది. ఈ టీమ్ నుం చి తొలిసారిగా ఓ మహిళా అధికారి బైకుపై విన్యాసాలు ప్రదర్శించనున్నారు. 136 మం ది జవాన్లు, 30 బైకులపై జరిగే విన్యాసాల్లో ఆమె పాల్గొననున్నారు.

ఎవరామె?

డేర్‌డెవిల్స్.. ఆ పేరులోనే డేరింగ్ ఉంది. పెరేడ్‌లో రిపబ్లిక్ డే రోజున జరిగే అబ్బురపరిచే విన్యాసాలు ప్రదర్శించే ఆర్మీ డేర్‌డెవిల్స్‌లో తొలిసారిగా 28 యేండ్ల మహి ళా అధికారి పాల్గొనున్నారు. ఆమె పేరు కెప్టెన్ శిఖా సురభీ. డేర్‌డెవిల్స్ టీమ్‌తో కలిసి రాయల్ ఎన్ఫీల్డ్ 350 బైకుపై విన్యా సాలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదితో డేర్‌డెవిల్స్ టీమ్ 84 యేండ్లు పూర్తిచేసుకోనున్నది. ఆఫ్రో ఏసియన్ గేమ్స్ తదితర జాతీయ క్రీడా పోటీల్లో తమ విన్యా సాలను ప్రదర్శిస్తూ వస్తున్న డేర్‌డెవిల్స్ టీమ్‌లో ఇప్పటివరకు మహిళలు ఎవరూ పాల్గొనలేదు. ఢీల్లీలోని రాజ్‌పథ్‌లో జరిగే రిపబ్లిక్ డే పెరేడ్‌లో ముగ్గురు అధికారులు, 136 మంది జవాన్లు 34 బైకులపై విన్యాసా లను ప్రదర్శిస్తారు. వీరితో పాటు సురభీ కూడా బైకుపై నిలుచొని సగర్వంగా సెల్యూ ట్ చేయనున్నారు. సురభీ ఇన్ఫర్మేన్ టెక్నా లజీ పూర్తి చేసింది. తనకు క్రీడలంటే మొద టి నుంచీ ఇష్టం. ఆ ఆసక్తే భారత సైన్యం లోకి చేరేందుకు పురికొల్పింది. ఇంతకు ముందు బాక్సింగ్, బాస్కెట్ బాల్ గేమ్స్‌లో రాణించింది. ఆర్మీలోకి రాకముందే నేను బైకులు



నడిపాను. బైకుపై లడక్ వరకు ప్రయాణించాను. ఆ అనుభవమే నన్ను డేర్‌డెవిల్స్‌లో చేర్చిం ది. బుల్లెట్ వంటి బైకుల హ్యాండిల్ వదిలి ప్రయాణం చేయడం అనేది అంత ఈజీ కాదు. ఈ విన్యాసాలు రాత్రికి రాత్రి నేర్చుకు న్నది కాదు. దీనికి ఎంతో సాధన చేశాను. మా టీమ్ చేతులు వదిలి బైకు నడపడం, నడుస్తున్న బైకు మీద నిలబడి సెల్యూట్ చేయడం వంటివి నేర్పారు. మూడు నెలలుగా టీమ్‌తో కలిసి ఈ విన్యాసాలను ప్రాక్టీస్ చేయడం వల్ల నాలో ఆత్మవిశ్వాసం కూడా పెరిగిందని సురభీ తెలిపింది.

## చరిత్రలో ఈరోజు -28

1885 : ప్రసిద్ధ భాషా పరిశోధకుడు. విజ్ఞాన సర్వస్వ నిర్మాత గిడుగు వేంకట సీతాపతి జననం.

1920 : 'జానపద బ్రహ్మ' అని పేరు పొందిన తెలుగు సినిమా దర్శకులు మరియు నిర్మాత బి.విఠలాచార్య జననం.

1930 : హిందుస్తానీ శాస్త్రీయ సంగీతం, మేవాతి ఘరానాకు చెందిన ప్రఖ్యాత భారతీయ శాస్త్రీయ సంగీత గాయకుడు పండిట్ జస్రాజ్ జననం.

1955 : ఇండియన్-అమెరికన్ వెంచర్ క్యాపిటలిస్ట్ వినోద్ ఖోస్లా జననం.

1898: వివేకానందుని ప్రబోధాలతో ప్రభావితమై సిస్టర్ నివేదిత భారత్ వచ్చింది.

1929 : భారత అణు శాస్త్రవేత్త రాజారామన్న జననం.

1865: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, పంజాబ్ కేసరి, లాలా లజపతి రాయ్ జననం. లాలా లజపత్ రాయ్ (జనవరి 28, 1865 – నవంబరు 17, 1928) భారత్‌కు చెందిన రచయిత మరియు రాజకీయ నాయకుడు. పంజాబ్ రాష్ట్రం మోఘా జిల్లా ధుడీకె గ్రామంలో జననం జనవరి 28, 1865, మరణం నవంబరు 17, 1928. భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ రాజ్కు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకడుగా చిరస్థాయిగా నిలిచిపోయాడు. ఇతడిని భారతీయులు పంజాబ్ కేసరి అనే బిరుదును నొసంగారు. ఇతను పంజాబ్ నేషనల్ బ్యాంకు మరియు లక్ష్మి ఇన్సూరెన్స్ కంపెనీల స్థాపకుడు. లాల్ (లాలా లజపత్ రాయ్), బాల్ (బాలగంగాధర తిలక్), పాల్ (బిపిన్ చంద్రపాల్) త్రయం, ఆకాలంలో ల్-బాల్-పాల్ గా ప్రసిద్ధి. వీరిలో ఒకడు. 1928 లో భారతదేశ పర్యటనకు వచ్చిన సైమన్ విచారణ సంగము (సైమన్ కమిషన్ ) ను వ్యతిరేకించుతు లలా లజపతిరాయి చేసిన ఆందోళన బ్రిటిష్ ఇండియా చరిత్రలో చాల ప్రముఖమైనది.

## మహాభారతం

# అరివీర భయంకరం కర్ణుని బాణం

కర్ణుడికి బాణాన్ని గురిపెట్టాడో లేదో అప్పటికే దూసుకొచ్చిన బాణం అతని విల్లును విరిచింది. తొమ్మి ది బాణాలు ప్రయోగించాడు కర్ణుడు. వాటితో నవరత్నాలం కృత మయిన ధర్మరాజు కవచం ఛిన్నాభిన్నమయింది. వెంటనే గుప్పెడు బాణాలు వదిలాడు కర్ణుడు. అంతే! ఆ శరాఘాతాలకు ధర్మరాజు శరీరం నెత్తురోడ సాగింది. మరి రెండు బాణాలకు అతని సారథి నేలకొరిగాడు. జెండా పడిపోయింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో ధర్మరాజు రథాన్ని నడుపుకుంటూ పలాయనం చిత్తగిస్తోంటే అతన్ని అడ్డుకున్నాడు కర్ణుడు.

"ధర్మనందనా! సుక్షత్రియ వంశంలో పుట్టి ధర్మాధర్మాల రహస్యాలు తెలుసుకున్న నీవంటి వాడు ప్రాణభీతితో ఇలా పలాయనం చిత్తగించడం న్యాయమా? అయినా నీకెందుకయ్యా యుద్ధం? వెళ్ళి వేదాధ్యయనం చేసుకో! బ్రాహ్మణాచారాల్ని వంటబట్టించుకుంటే నీకే మంచిది. ప్రశాంతంగా ఉంటుంది" అని పగలబడి నవ్వాడు కర్ణుడు. తలదించుకున్నాడు ధర్మరాజు. "ఇంకా ఎందుకిక్కడ? పో! పోయి కృష్ణార్జునులు ఎక్కడున్నారో వారి పక్కన దాక్కో! నీకే క్షేమం" అన్నాడు మళ్ళీ. అయినా రథాన్ని ముందుకు పోనివ్వక వణికిపోతున్న ధర్మరాజును చూసి ఇలా అన్నాడు కర్ణుడు. "నేను నిన్నేం చంపను. నిజం చెబుతున్నాను. వెళ్ళిరా"రథాన్ని మెల్ల మెల్లగా ముందుకు పోనిచ్చాడు ధర్మరాజు. బాగా కర్ణుడికి దూరమయినానని తెలుసుకున్న తర్వాత ఒక్కసారిగా వేగాన్ని పుంజుకున్నాడు. పరుగుదీశాడు. అది చూసి నవ్వుకున్నాడు కర్ణుడు. అంతలోనే తల్లి కుంతీదేవికి ఇచ్చిన వాగ్దానం గుర్తొచ్చి జాలిపడ్డాడు. వెంటనే పాండవసేనా మధ్యంలోకి ప్రవేశించాడు. భీముని చూశాడు. కర్ణుని ఎదుర్కొనేందుకు భీముడు పరుగు పరుగున వస్తున్నాడు. అతని రాకను గమనించి కర్ణునితో ఇలా అన్నాడు శల్యుడు.



"కర్ణా! ప్రళయ భయంకరుడై మీది మీదికి ఉరుకుతున్న భీముణ్ణి గమనించావా? రగులుతున్న పెనుమంటలా కనిపిస్తున్నాడు. ముల్లోకాలూ ఏకమై వచ్చినా పట్టించుకునేట్టుగా లేడు. అభిమన్యు ఘటోత్కచులు మరణించినప్పుడు కూడా ఇంతలా రగలిపోలేదతను. కాచుకో""రానీ శల్య భూనాథా! భీముణ్ణి దగ్గరగా రానీ! ఇన్నాళ్ళకు కదా అర్జునుని సంహరించే భాగ్యం నాకు దొరుకుతోంది" అన్నాడు కర్ణుడు. అర్థం కాక చూశాడు శల్యుడు. "భీముణ్ణి విరథుణ్ణి చేసినా లేదా అతన్ని వధించినా వెనువెంటనే అర్జునుడు నన్ను వెతుక్కుంటూ వచ్చి ఎదుర్కొంటాడు. నాకు కావాల్సింది అదే! అర్జుననితో నేను యుద్ధం చేయాలంటే ముందు భీముణ్ణి మట్టికరిపించాలి" అన్నాడు మళ్ళీ. "భీముడు మన ముందుకు రాక ముందే మనమే అతని ముందుకు చేరుకుందాం. రథాన్ని పోనీయ్" అన్నాడు కర్ణుడు. శల్యుడు రథాన్ని ముందుకు పోనిచ్చాడు. అల్లంత దూరంలో భీముడు ఉంటుండగానే కర్ణుని వింటి నుండి పుంఖాను పుంఖంగా వెలువడిన బాణాలు భీముని రథాన్ని మబ్బులా కమ్మేశాయి. దానిని కనిపించకుండా చేశాయి.

తర్వాత ప్రయోగించిన ఒకానొక బాణం భీముని వక్షఃస్థలిపై గుచ్చుకుని వేలాడసాగింది. దెబ్బకి భీముడి చేతిలోని గదాయుధం తుళ్ళిపోయింది. విల్లు అందుకున్నాడు భీముడు. మరో బాణాన్ని ప్రయోగించాడు కర్ణుడు. ఆ బాణానికి భీముని చేతిలోని విల్లు విరిగిపోయింది. ఇరవై అయిదు బాణాలు ఒక్కసారిగా ప్రయోగించాడు కర్ణుడు. అవన్నీ భీముని కవచాన్ని భేదించి అతని శరీరంలోకి ప్రవేశించాయి. మరుక్షణంలోనే వెలువడి భయంకరంగా శబ్దించి భూతలిలో నాటుకున్నాయి.

## బీసీ గర్జనకు తరలిన నాయకులు



**ఎలమంచిలి, న్యూస్‌లీడర్:** విజయవాడలో సీఎం చంద్రబాబునాయుడు హాజరవుతున్న బీసీ గర్జన కార్యక్రమానికి ఎలమంచిలి మున్సిపాలి టీలో 24 వార్డులనుండి టిడిపి నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు పాల్గొన్నారు. వీరిలో విశాఖ జిల్లా బిసి సంఘ కార్యదర్శ మల్ల కొండబాబు, టిడిపి నాయకులు వెంకట్ పట్టణ కార్యదర్శి పిట్ట శ్రీను, ఆడారి శ్రీధర్, కౌన్సిలర్లు బొడ్డేడ చంద్రరావు, వామి గోవిందు, ఎల్లపు గోపి, పి శ్రీను పాల్గొన్నారు.

# రూ. 5.81 కోట్లతో గొడౌన్ల నిర్మాణం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

**పరవాడ, న్యూస్‌లీడర్:** పప్పులు, ధాన్యం వంటి ముడి సరుకులు రైతులకు అందుబాటులో ఉండేందుకు 5కోట్ల81లక్షల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ నేతృత్వంలో మండలంలో పీఎస్ బోనంగి గ్రామంలో గొడౌన్‌లు నిర్మించడం జరిగిందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఆదివారం ఉదయం మండలంలో పీఎస్ బోనంగి గ్రామంలో నిర్మించిని గొడౌన్‌లను కలెక్టర్ కె.భాస్కర్, ఏపీ వేర్ హౌసింగ్ రాష్ట్ర చైర్మన్ ఎల్వీఎస్‌ఆర్‌కే ప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బండారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పెద్ద మొత్తం నిధులతో ఇక్కడ రైతులు, ప్రజల సౌకర్యార్థం ఈ గొడౌన్‌లు నిర్మంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ ఎం.నీలబాబు, బి.శ్రీనివాసరావు, రాజశేఖర్, పీవీ సత్యనారాయన, కె.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



గొడౌన్‌లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

## అదనపు అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన

**ఎన్ఏడి, న్యూస్‌లీడర్:** స్థానిక జీవీఎంసీ 34 వార్డు లక్ష్మీనారాయణపురంలో ఆదివారం రూ. 7.85లక్షల రూపాయల వ్యయంతో సామాజిక భవనం అదనపు అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ముఖ్యతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ



నర్సింహారావు, ఎఆ అప్పారావు, వార్డు బిజెపి అధ్యక్షుడు శంకర్రావు, చిన్నారావు, జోగినాయుడు, మహిళలు స్థానికులు ఆధారంగా పాల్గొన్నారు.

## ఉత్తమ వీఆర్‌వోగా త్రినాధ రామకాసుకు అవార్డు

**సబ్బవరం, న్యూస్‌లీడర్:** ఉత్తమ వీఆర్‌వోగా త్రినాధ రామకాసు అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అలాగే ఎంపీడీవో బి.రమేష్‌నాయుడు ఉత్తమ ఎంపీడీవోగా అవార్డును అందుకున్నారు. అలాగే సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న నిరంజన్ కుమార్‌కూడా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. మండలంలో ముగ్గురు అవార్డు అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. వారికి అభినందనలు తెలియజేశారు.



## ఉత్తమ ఏఈవోగా శివసత్యనారాయణకు అవార్డు



**అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:** అనకాపల్లి మండలం ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా ఆళ్ల శివ సత్యనారాయణ అవార్డును జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డును అందు కున్నారు. శివ సత్యనారాయణకు అవార్డు రావడంపట్ల వ్యవసాయశాఖ సిబ్బంది, పలువురు రైతులు అభినందనలు తెలియజేశారు.

## 29న రిలే నిరాహార దీక్షలు

**అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:** ఏపీఎస్ ఆర్టీసీ అనకాపల్లి పట్టణ ప్రాంతీయ ఉత్తరాంధ్ర జిల్లాల రిటైర్డు కార్మికుల స్టేట్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 29 మంగళవారం ఉదయం 9 గంటలకు విశాఖ పీఎఫ్ ఆఫీసు వద్ద సామూహిక రిలే నిరాహార దీక్షలు ఏర్పాటు చేయడం జరిగిందని సంఘ అధ్యక్షులు విత్తనాల పోతురాజు, కార్యదర్శి కేఎంఎల్ నాయుడు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల వలె కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చెల్లించి డీఏ వర్తింపచేయాలని ఆర్టీసీ రిటైర్డు కార్మికులు 40వేల మంది ఉన్నారని వారి జీవన పరిస్థితులు మెరుగు పరచే విధంగా పెన్షన్ పెంచాలని కోరుతూ ఈ దీక్షలు చేపడుతున్నామన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇన్నోవా కార్లు అందజేత



మంజూరైన ఇన్నోవాను అందుకుంటున్న దృశ్యం

**కశింకోట, న్యూస్‌లీడర్:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై ప్రభుత్వం అందించే ఇన్నోవా కార్లను గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ భాస్కర్, సీపీ లడ్డా, ఎస్సీ కార్పొరేషన్ ఏడీ రామారావుల చేతులమీదుగా అందుకున్నారు. కశింకోట మండలం కన్నూరుపాలెంకు చెందిన ఎద్దు ఈశ్వరరావు తదితరులు అందుకున్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన పలు సంక్షేమ పథకాలను అందజేశారు.

## ఉత్తమ వైద్యునిగా అవార్డు అందుకున్న రాజశేఖర్

**కశింకోట, న్యూస్‌లీడర్:** కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన వైద్యులుగా పనిచేస్తున్న రాజశేఖర్ గణతంత్ర వేడుకల్లో భాగంగా ఉత్తమ వైద్యులుగా అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు ఆసుపత్రి సిబ్బంది రాజశేఖర్‌కు అవార్డు రావడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.



కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న రాజశేఖర్

## వైసీపీలో భారీ చేరికలు

**ఎన్ఏడీ న్యూస్‌లీడర్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజవర్గం కెకె రాజు మరియు వైసిసి నగర అధ్యక్షుడు ఆధ్వర్యాన ఆదివారం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు అయ్యాయి. ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజవర్గం పార్టీ కార్యాలయములో వారికి పార్టీ కండు వాలు వేసి సాద రంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ నాటి యువతకు బాబు తూట్లు పొడిచాడ రన్నారు. బాబొస్తే జాబు నమ్మబలికి యువతను మోసం చేశారని ఆయనీ సందర్భంగా పేర్కొన్నారు కాలంలో ఓటు అను యంత్రంతో యువత బాబుకు బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తదనంతరం కె కె రాజు కార్యక్రమాన్నుద్దేశించి మాట్లాడారు. రానున్న రోజుల్లో యువత ఒక యువతరంగం వలే ఎదిగి దేశ రాజకీయ భవిత భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉందని కనుక జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును మార్చాలని ఆయనీ సందర్భంగా పేర్కొన్నారు .ఆయన ప్రవేశపెట్టిన నవరత్న పథకాలను



ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే విధంగా యువత ముందుకెళ్లాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మేరకు జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రములో వైస్సార్సీపీ ఉత్తర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు నంబల్లా ఈశ్వర రావు,రొయ్య వెంకటరమణ సనపల చంద్ర మౌళి షేక్ బాబ్జి, కొయ్య ప్రసాద్ రెడ్డి, అంబాటి సైలేష్, కోరువాడ చిన్న, ఎస్ అప్పలస్వామి, సునీత అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసీల్దార్ అవార్డు గ్రహీత రామారావుకు అభినందనలు



కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న రామారావు

**మాడుగుల, న్యూస్‌లీడర్:** ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు అందుకున్న లోకవరపు రామారావుకు పలువురు అభినందలు తెలిపారు. రామారావు కలెక్టర్ చేతులమీదుగా గణతంత్ర వేడుకల్లో బాగంగా ఉత్తమ తహసీల్దార్ అవార్డును అందుకు న్నారు. ఈ సందర్భంగా రామారావుకు మాడుగుల మండల టీడీపీ నాయకులు పుప్పాల అప్పలరాజు, అద్దెపల్లి జగ్గారావు, తిరుమాళ్ల వెంకటరావు, మజ్జి తాతబాబు, ఓంద్రు కృష్ణ, ఉండూరి దేముడు, నందారపు సన్యాసిరావు, పెంటకోట అప్పారావు, పి.సూర్యనారాయణవర్మ, రాపేటి జోగినాయుడు, ఆడారి కన్నారావు, శ్రీనాధు మధు, గండి శ్రీనివాసరావు, మరువాడ ఈశ్వరరావు వీరంతా రామారావును అభినందించారు. మాడుగుల మండలంలో పలురకాల భూ సమస్యలను పరిష్కరించి ఆన్‌లైన్ ద్వారా త్వరితగతిన పాస్‌పుస్తకాలు అందించి కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను గుర్తించి ఎప్పటికప్పటికే పరిష్కారానికి కృషిచేసిన రామారావుకు ఈ అవార్డు రావడం తమకు ఆనందంగా ఉందన్నారు. మాడుగులకు చెందిన దంగేటి సూర్యారావు, కోట్ని వరహాలరాజు, సయ్యపురెడ్డి నారాయణరావు, కరణం రాము, కనిశెట్టి నగేష్‌తోపాటు భారత నిర్మాణ సేన గౌరవ అధ్యక్షులు శ్రీనాధు శ్రీనివాసరావు, గౌరీపట్నపు మహేష్‌కుమార్ హర్షం తెలిపారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది డిటీ సీహెచ్ నాగమ్మ, ఆర్ఐలు ఎం.నానిబాబు, వెంకటఅప్పారావు, సీనియర్‌అసిస్టెంట్ మజ్జి లక్ష్మీకాంత్, వీఆర్‌వోల సంఘం, వీఆర్ఏల సంఘం, రేషన్‌డీలర్ల సంఘం, సర్వేయర్ రామచంద్రమూర్తి, ఎలక్షన్ డీటీ శేషగిరిరావు అభినందలు తెలిపారు.

మాడుగుల పంచాయతీ కార్యదర్శి చదరం రామ మోహన సత్యనారాయణ చేసిన సేవలకుగాను గణ తంత్ర వేడుకలు పురస్కరించుకొని కలెక్టర్ భాస్కరరావు ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. అవార్డు అందు కోవడంపై పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిల సంఘం, మాడుగుల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సిరివెన్నెలకు పద్మశ్రీ పురస్కారం అనకాపల్లికే గర్వకారణం

### డైమండ్ హిట్స్ చైర్మన్ దాడి రత్నాకర్

**అనకాపల్లి, న్యూస్‌లీడర్:** ప్రముఖ సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామ శాస్త్రికి పద్మశ్రీ పురస్కారం లభించడం అనకాపల్లి ప్రాంత ప్రజలకు ఎంతో గర్వకారణమని డైమండ్ హిట్స్ చైర్మన్ దాడి రత్నాకర్ పేర్కొన్నారు. సుమారు మూడు దశాబ్దాలుగా సినీ రంగంలో సాహిత్యపరమైన గీతాలను రచిస్తూ అన్నివర్గాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుం టున్న సీతారామశాస్త్రికి కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరానికిగానూ అత్యున్నతమైన పద్మశ్రీ పురస్కారం ప్రధానం చేయడం ఈ ప్రాంత ప్రజానీకానికి ఎంతో ఆనందదాయకమన్నారు. అలాగే అనకాపల్లిలో 2016 ఆగష్టు 28న డైమండ్ హిట్స్ సంస్థ ఆధ్వర్యంలో సిరివెన్నెల సంగీతోత్సవం కార్యక్రమం నిర్వహించు కోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ శాస్త్రికి పద కవితా చక్రవర్తి బిరుదును ప్రధానంచేసి సంస్థ తరపున ఘనంగా సత్కరించుకోవడం



సీతారామశాస్త్రి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

జరిగిందన్నారు. ఆ రోజే సీతారామశాస్త్రికి పద్మశ్రీ బిరుదు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఈ రోజు అది నిజమైనందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే భవిష్యత్‌లో సీతారామశాస్త్రిగారు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామని రత్నాకర్ పేర్కొన్నారు.

## వైభవంగా గౌరీ పరమేశ్వరుల మహోత్సవం



గౌరీపరమేశ్వరుల రథయాత్ర జరుగుతున్న దృశ్యం

**అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:** రాష్ట్రంలో పేరుగాంచిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఉత్సవంసందర్భంగా నిర్వాహ కులు ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఉత్సవానికి విచ్చేసిన ప్రజలు తిలకించి ఆనందం పొందారు. జానపద నృత్యాలు, పులివేషాలు, కేరళవారి డప్పు వాయిద్యాలు వంటి పలు సాంస్కృతిక కార్యక్ర మాలు, నేలవేషాలు ఉత్సవంలో చోటు చేసుకున్నాయి. అలాగే గౌరీ పరమేశ్వరుల రథయాత్రను ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోషఅప్పారావునాయుడు ప్రారం భించారు. శనివారం సాయంత్రం నుంచి తెల్లవారు జాము వరకు పురవీధుల్లో రథయాత్ర నిర్వహించారు. ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనకాపల్లి డీఎస్పీ ప్రసాద్ నేతృత్వంలో సీఐలు కిరణ్‌కుమార్, తాతారావులు తమ సిబ్బందితో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి అవాంతరాలు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎన్ఏడి, న్యూస్‌లీడర్:** ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన క్యాలెం డర్ ఆవిష్కరణ స్థానిక పౌర గ్రంథాలయం ద్వారకానగర్‌లో గీతం యూనివర్సిటీ చైర్మన్ ఎం భరత్ ఆవిష్కరించారు.



భరత్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులం సాంప్రదాయాలకు గుర్తుచేసే విధంగా ఉంటారని అన్నారు. భవిష్యత్తులో ఈ కులం రాజకీయంగా అవకాశాలు వస్తాయని ఈ రోజు తెలుగుదేశం పార్టీ ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తుందని అందరూ కూడా విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు అన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామరావు మాట్లాడుతూ బీసీలకు సమస్యలు చాలా ఉన్నాయి చట్టసభల్లో అత్యంత వెనకబడిన బీసీలు ఉండాలని అప్పుడే బీసీలు తాలూకా సమస్యలు తీరుతాయని అన్నారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు వహించారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శులు రమేష్ కుదిరిన వెంకట్రావు నగర అధ్యక్షులు చల్లపల్లి అప్పల రాజు అలాగే విశాఖ జిల్లా బీసీ కులాల నాయకులు తిన్నాడ మోహన్‌రావు, కట్లా మల్లేశ్వరరావు, పెద్దపాటి గోవింద్, జగన్నాధరావు, స్థానిక టిడిపి నాయకులు ఇమంది రమణ, జగదీష్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

**అచ్యుతాపురం, న్యూస్‌లీడర్:** అచ్యుతాపు రంలో బ్రాండిక్స్ వారి ఉచిత కంటి వైద్య శిబిరం నేటికి అర్థ సెంచరీ పూర్తిచేసు కుని విజయంవైపు ముందుకు సాగుతూ ప్రజలకు ఉన్నతమైన సేవలందిస్తూ ఉచిత కంటి వైద్య శిబిరానికి ఉదయం



6 గంటలనుండి చిన్నారులు యువత వృద్ధులు భారీ సంఖ్యలో హాజ రయ్యారు. ప్రజలకు బ్రాండిక్స్ వారి ఉన్నతమైన వైద్యం అందరికీ ఉచితం 50వ ఉచిత కంటి వైద్య శిబిరం వరకు ప్రజల పొందిన సేవలు ఓపి 35 వేలు. కళ్లద్దాలు 18. వేల మందికి కంటి సర్జరీలు 4 వేల మంది ఇప్పటివరకు సేవలు పొందారు. బ్రాండిక్స్ ఇండియన్ పార్టనర్ దొరస్వామి ఆయన బ్రాండిక్స్ వచ్చిన నాటినుండి ఇప్పటివరకు ప్రజలకు మరువలేని సేవలు అందిస్తూ చీకటిలో బ్రతుకుతున్న వారిని వారి కళ్ళల్లో క్రాంతి నింపుతూ ప్రజలందరూ ఆనందం ఉండాలనే ఆశయంతో బ్రాండిక్స్ సంస్థ నుండి ఈ సేవలు అందిస్తున్నామని తెలిపారు.

## బీసీల సంక్షేమం కోసం పుట్టిందే టీడీపీ

### కలిశెట్టి అప్పలనాయుడు



**విశాఖపట్నం, న్యూస్‌లీడర్:** బడుగు బలహీన వర్గాల వారి జీవిత ప్రమాణాలను మెరుగు పరచాలనే ఉద్దేశంతో పునాది వేసుకున్నది తెలుగు దేశం పార్టీ అని టీడీపీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు అభిప్రాయపడ్డారు. సమాజంలో అప్పుడూ, ఇప్పుడూ సగాని పైగా బలహీన వర్గాలే అని అన్నారు. వారి జీవన ప్రమాణాల్లో మాత్రం చాలా వెనుక బడే ఉన్నారని గమనించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు వారి కోసమే పార్టీ పెట్టారని గుర్తు చేశారు. తెలుగు దేశం పార్టీ వెన్నెముక అంటే బీసీ ప్రజలే అని చెప్పారు. అప్పటి వరకూ కేవలం అగ్ర వర్గాలకు మాత్రమే పరిమితమైన రాజకీయ అవకాశా లను బీసీలకు అందించిన ఘనత టీడీపీకే దక్కిందని ఉద్ఘాటించారు. అప్పట్లో వందకు పైగా ఉండే బీసీ కులాలకు చెందిన విద్యావంతుల్ని ప్రత్యక్ష రాజకీయాల వైపు నడిపించిన చరిత్ర టీడీపీదే అని చెప్పారు.

**అప్పుల ఆంధ్ర అంటున్న కన్నా, మోదీ చేసిందేంటో చెప్పాలి : కలిశెట్టి**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాల అమలులో గేరు మార్చి స్పీడు పెంచడంతో విపక్షాలతో పాటుగా బీజేపీ కంగు తింటున్నాయని తెలుగు దేశం పార్టీ అని టీడీపీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ రాష్ట్రంపై అవగాహన లేని ఆరోపణలు హాస్యాస్పదమని చెప్పారు. అన్ని వర్గాల వారికీ సంక్షేమం అందంచేలా ప్రయత్నిస్తోన్న చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలు చేస్తే ప్రజలు సహించరని అన్నారు. 16 వేల కోట్ల రూపాయల లోటులో ప్రారంభమైన ఏపీని మోదీ మరియు బీజేపీ మోసం చేయలేదా అని ప్రశ్నించారు. లోటు బడ్జెట్ ను పూర్తిగా భర్తీ చేస్తామని మాటమార్చింది మీరు కాదా అని కన్నాను నిలదీశారు. ఏపీ అప్పుల్లో కూరుకుపోయిందని మెసలి కన్నీరు కార్చుతున్న బీజేపీ ఓ సారి తమ నేత మోదీ ఘనతేంటో కూడా చర్చించాలని సూచించారు. గత నాలుగేళ్లలో అప్పులు తేలేదా అని ప్రశ్నించారు. ప్రజా పరిపాలనలో సర్దుబాట్లు, లోటును పూడ్చే విధానంలో అప్పులనేవి సర్వసాధారణమనేవి అందరికీ తెలుసని చెప్పారు. కేవలం రాజకీయాల కోసమే బురద జల్లే ప్రయత్నాల్ని ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు. వేల కోట్ల లోటులోనూ ఏ లోటూ లేకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందించడం కేవలం చంద్రాబు బుకే సాధ్యమని అన్నారు. మరోవైపు డ్వాక్రా మహిళ లకు అందిస్తోన్న మొబైల్ ఫోన్లు, వారికిచ్చే నగదు దుబారా అనేలా వ్యాఖ్యానించ డాన్ని కలిశెట్టి తీవ్రంగా ఖండిం చారు. ఎవరికీ నేరుగా ఉపయోగపడని పటేల్ విగ్రహా నికి 3 వేల కోట్లు ఖర్చు పెట్టడం దండగ కాదా అని నిలదీశారు. సంక్షోభం లోనూ సంక్షేమాన్ని కొనసాగించడం విజనున్న చంద్ర బాబుకే సాధ్యమనేది ప్రజలకు అర్థం అయ్యిందని చెప్పారు. అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రాల్లోనూ బీజేపీకి భవిష్యత్తు లేదనేది తేటతెల్ల మైందని అన్నారు. ఆ అసహనంతోనే బీజేపీ ఏపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని తెల్చి చెప్పారు. ఇప్పటికైనా ఏపీ ప్రజల్ని అవమానించేలా వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చేస్తారని జోస్యం చెప్పారు.

## ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావుకు ప్రశంసా పత్రం

**అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:** అనకాపల్లి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావును 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఉత్తమ సేవా పురస్కారాన్ని కలెక్టర్ కె.భాస్కర్, ఎస్పీ అట్టాడ బాబ్జిల చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ మేరకు పట్టణ పోలీసు సిబ్బంది, ప్రజలు లక్ష్మణరావును అభినందించారు.




ఉత్తమ పురస్కారం అందుకుంటున్న ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు

## 22వ వార్డులో సుందరపు పర్యటన

**ఎలమంచిలి, న్యూస్‌లీడర్:** జనసేన ఎలమంచిలి నియోజ కవర్గ నాయకులు సుందరం విజయ్ కుమార్ ఎలమంచిలి మున్సిపాలిటీ పెద్ద పెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజం త్వరగా అభివృద్ధి చెందాలంటే జనసేన అధికారంలోకి రావాలని ఇప్పటికే గ్రామీణ ప్రజలంతా జనసేన ఆశ యాలు నచ్చి అధిక సంఖ్యలో పార్టీలో చేరి జనసేనను బలోపేతం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు బుద్ధపు శ్రీను, లవుడు లావరాజు, అన్నం బాబ్జి, అనసూరి కృష్ణ, నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నర్సింహారావుకు ఉత్తమ పురస్కారం



**అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:** ఎన్టీఆర్ వైద్యాలయంలో కంటి శస్త్ర చికిత్స నిపుణులుగా పనిచేస్తూ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్ నర్సింహారావుకు గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని ఉత్తమ ప్రతిభా అవార్డును జిల్లా కలెక్టర్ భాస్కర్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ మేరకు నర్సింహారావును పలువురు అభినందించారు.

## జీసీసీ డీలర్ పోస్టుల ఫలితాలు ప్రకటించేదెప్పుడు?



**పార్వతీపురం, న్యూస్‌లీడర్ :** పార్వతీపురం గిరిజన సమగ్ర అభివృద్ధి సంస్థ పరిధిలో గల సబ్ ప్లాన్ మండలాల్లో గల వివిధ గిరిజన ఆదివాసి గ్రామాలకు మంజూరు చేసిన జిసిసి సబ్ డిపోల డీలర్ పోస్టుల జాబితా ఫలితాలను ఎందుకు ప్రకటించడం లేదని, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి చైతన్య సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఏ.జి.ఎ.ఎస్. రాష్ట్ర ప్రణాళిక కమిటీ చైర్మన్ ఆరిక సూర్యనా రాయణ అన్నారు. ఈ సందర్భంగా 'న్యూస్ లీడర్'తో మాట్లాడుతూ జి.సి.సి. డివిజన్ పరిధిలో ఉన్న జి.సి.సి సబ్ డిపోల డీలర్ పోస్టులకు సంబంధించి ఇటీవల రాత పరీక్ష, మౌలిక పరీక్షలు కూడా జరిపినప్పటికీ. ఇంతవరకు ఆదివాసీ గిరిజన అభ్యర్థులకు నియామకాలు జరపకుండా కాలయాపన చేయడం దారుణం అన్నారు. ఇప్పటి కైనా ఆదివాసి అభ్యర్థుల యొక్క లిస్టు ప్రకటిస్తారని ఎదురుచూస్తున్నారన్నారు. ఏ గ్రామంలో సబ్ డిపో మంజూరైందో ఆ గ్రామ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. ఆదివాసీయేతరులకి ఎటువంటి అవకాశం కల్పించరా న్నారు. ఇప్పటికైనా జీ.సి.సి. డీలర్ పోస్టుల ఫలితాలు తక్షణమే ప్రకటించి నియామకాలు చేపట్టాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు.

# 30న పేడాడ ప్రమాణ స్వీకారోత్సవం


రమణికుమారిని సన్మానిస్తున్న మహిళా కాంగ్రెస్ కార్యవర్గం

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్:** రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షు రాలిగా పేడాడ రమణికుమారి నియమితులైన సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగర మహిళా కాం గ్రెస్ కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నగరం నుండి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పేడాడ రమణికుమారి నియమితులవడం హర్షణీయమని, ఆమె నాయకత్వం లో మహిళా కాంగ్రెస్ రాష్ట్రంలో మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 30 విజయవాడలో ఉన్న పీసీసీ కార్యాలయంలో ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా రాష్ట్ర ఇన్‌చార్జి, కేరళా మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాంది, పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, రాజ్యసభ సభ్యులు టి సుబ్బ రామిరెడ్డి, కేవీపీ రామచంద్రరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి, విశాఖ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాస రావు, తదితర రాష్ట్ర నాయకులు, ఇతర అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొంటారు. ప్రమాణ స్వీకారోత్సవం రోజున నగరం నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ కార్యవర్గం ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు వజ్రపు లెవ్యా, నొల్లు వరలక్ష్మి, కన్నతల్లి, పర్విన్‌ఖాన్, రజియాబేగం, ఉదయ గౌరి, మౌనికారెడ్డి, బోదల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# గంపల గిరిధర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్:** జనసేన దక్షిణ నియోజకవర్గం నాయకులు గంపల గిరిథర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 70వ గణతంత్రదినోత్సవం పురస్కరించుకొని స్థానిక 20వ వార్డులో స్థానిక ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలొన్నారు. పేదలకు, వృద్ధులకు చీరలు, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, స్థానికులు, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పల్లెల్లో.. స్వచ్ఛత ఓ కల

- గొర్రెలు, మేకల శాలలుగా చెత్తసంపద కేంద్రాలు
- పంచాయతీలకే పరిమితమైన డస్ట్‌బిన్లు
- ఇంటింటికీ పంపిణీ చేయని వైనం

**కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్:** గ్రామాల్లో స్వచ్ఛత కలగా మారింది. స్వచ్ఛభారత్‌ను పల్లెల్లో ప్రచారానికి పరిమితం చేశారు. ఇంటింటికీ అందాల్సిన డస్ట్‌బిన్లు ఆఫీసు గదుల్లోనే మిగిలాయి. పల్లెల్లో చెత్త తొలగించడం, సంపద తయారీతో వచ్చే ఆదాయం ద్వారా గ్రామాల అభివృద్ధి చేయాలనే కలను సాకారం చేయడంలేదు. ఇందుకోసం ఉద్దేశించిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని అమలు చేయడంలో అధికారులు. పాలకులు విఫలమయ్యారు. తడి, పొడి చెత్త వేరుచేయడం కోసం ప్రభుత్వం నాలుగు నెలలు క్రితం పంచాయతీలకు డస్ట్‌బిన్లు మంజూరు చేసింది. అయితే అధికారులు మాత్రం జన్మభూమి - మా ఊరు గ్రామ సభల్లో ఒకరిద్దరికి డస్ట్‌బిన్లు ఇచ్చి మమ అనిపించి మిగిలినవి మండల పరిషత్ కార్యాలయంలోను, పంచాయతీ కార్యాలయాలకే పరిమితం చేశారు. ఇక పంచాయితీలలో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు కొన్ని గొర్రెలు, మేకల శాలలుగా మారగా ఇంకొన్ని ఇటీవల తిత్లీ తుఫాన్‌కు రేకులు ఎగిరిపోవడంతో అలంకార ప్రాయంగా మిగిలాయి. మండలంలో గల 38 పంచాయతీల్లో సుమారు 10 నుంచి 15 పంచాయతీల్లో ఈ డంపింగ్ యార్డులు నిర్మించారు. అందులో ఒకటి, రెండు ప్రారంభం కాగా మిగిలినవి ఇంకా ప్రారభం కాలేదు. మిగిలిన పంచాయతీల్లో పనులే ప్రారంభించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో చెత్తతో సంపద తయారీ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయాల్లో పడి ఉన్న డస్ట్‌బిన్లను ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


మండలపరిషత్ కార్యాలయంలో పడి ఉన్న డస్ట్‌బిన్లు

# డైరీ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న వైసీపీ నేత కె.కె.రాజు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ వెల్డింగ్ అండ్ పాబ్రికేషన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకొని తొమ్మిదో ఏడాదికి అడుగు పెడుతున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు విచ్చేసారు. గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని కేకే రాజు జెండా ఆవిష్కరణ చేసి తదుపరి అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బి.ప్రకాష్, ప్రధాన కార్యదర్శి సి హెచ్.ఎన్.శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ కె.గంగరాజు, జాయింట్ సెక్రటరీ బి.భూలోక, కె.శివ, ధనుంజయ్, లోకేష్, ముత్యాలరావు, ప్రసాద్, వి.మహేశ్వ రరావు, జి.సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**విశాఖపట్నం, న్యూస్‌లీడర్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురువులు ఆధ్వ ర్యంలో 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ జి.ఆనంద్, జి.నాగభూషణం, పార్టీ కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు

## ఈస్టర్న్ నేవల్ కమాండ్ పేరిడ్ గ్రౌండ్‌లో...


70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈస్టర్న్ నేవల్ కమాండ్ పేరిడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిదిగా విచ్చేసిన ఎడ్మిరల్ కరంబీర్ సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీడీఆర్ మణికంత, వైస్ అడ్మిరల్ ఎంఎస్ పవర్, పలువురు మాజీలు, నేవల్ అధికారుల కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేతివృత్తులను ప్రోత్సహించడం అవసరం


ప్రదర్శన తిలకిస్తున్న గాయత్రీ విద్యాపరిషత్ ఉపాధ్యక్షులు ఆచార్య డి.దక్షిణామూర్తి, డీవీఎస్ కామేశ్వరరావు, ఎంఎల్ బీ ట్రస్టు అధ్యక్షురాలు అంతర్వేది, డి.ఉమాదేవి, కె.ఆశోక్ కుమారి తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సాంకేతిక యుగంలో శరవేగంతో ముందుకు సాగుతున్న సమాజంలో చేతి వృత్తులను ప్రోత్సహించడానికి హస్తకళా ప్రదర్శన నిర్వహించడం ఎంతో అవసరమని గాయత్రీ విద్యాపరిషత్ ఉపాధ్యక్షులు ఆచార్య డి.దక్షిణామూర్తి అన్నారు. శనివారం బీచ్ రోడ్ లోని గాయత్రీ విద్యాపరిషత్ ఎంఎల్బీటీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హస్తకళ ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలకు సమాజంలో సమూన్నత స్థానం కల్పించడం అవసరమని అందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అవసరమన్నారు. ఎంఎల్‌బీ ట్రస్టు అధ్యక్షురాలు వి.అంతర్వేది మాట్లాడుతూ మహిళలు, దివ్యాంగులు తమ నైపుణ్యంతో తయారు చేసిన పలు వస్తువులను ప్రదర్శనలో ఉంచామన్నారు. ఈ ప్రదర్శనలో పలు మహిళా సంఘాలు, దివ్యాంగులు తయారు చేసిన వివిధ రకాల చేతివృత్తులను ప్రదర్శించారు. నగరంలోని ఎంఎల్బీ ట్రస్టు, సంపూర్ణ సేవా సంఘం, బాబాపూ సేవాసంఘం, లెబెన్ సెల్ఫే పెయిరెంట్స్ అసోసియేషన్, దయాల్ బాగ్, ఓంకార్ పాఠశాల, గాయత్రీ విద్యాపరిషత్ వంటి 15 సంస్థలు పాల్గొన్నాయి. ప్రదర్శనలో చీరలు, బ్యాగ్లు, గృహఉపకరణాలు, గాజులు, బొమ్మలు, గ్రీటింగ్ కార్డులు, కాగితపు కవరులు, తినుబండారాలు, ఊరగాయలతో పాటు పలు వస్తువులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ఆదివారం కూడా కొనసాగుతుంది. కార్యక్రమంలో గాయత్రీ విద్యాపరిషత్ సంయుక్త కార్యదర్శి ఆచార్య డి.వి.ఎస్.కామేశ్వరరావు, ట్రస్టు కార్యదర్శి డి.ఉమాదేవి, ట్రస్టీలు కె.అశోక్ కుమారి, పాఠశాల ప్రిన్సిపాల్ కె.మధురవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విశేషంగా సందర్శకులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో 2019-20 విద్యా సంవత్సరం ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్, సింహాచల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేబీబీరావు తెలిపారు. ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుందని, దరఖాస్తు చేయ అభ్యర్థులు ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాలయాలలో 2018-19 విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదివి ఉండాలన్నారు. ఆధార్, మొబైల్ నంబర్లను తప్పనిసరిగా దరఖాస్తులో పేర్కొనాలన్నారు. ప్రవేశ పరీక్ష మార్చి 15వ తేదీ ఉదయం 11 నుంచి ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఉచితంగా అత్యు త్తమ విద్యతో పాటు భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అంతేకాక ఉచితంగా పాఠ్య, నోట్‌పుస్తకాలు, యూనిఫామ్‌లు బెడ్డింగ్ మెటీరియల్స్, ప్లేట్లు, గ్లాసులు, కాస్మోటిక్ చార్జీల వంటి పలు సౌకర్యాలు కల్పిం చడం జరుగుతుందన్నారు. అర్హత పొందిన బాలురకు సింహాచలం, అనకాపల్లి, నర్సీపట్నం, బాలికలకు తా ణాం, ఫీషర్‌మెన్ బాలికలకు అన్నవరంలోని విద్యాల యాల్లో సీట్లు కేటాయిస్తామని తెలిపారు. ప్రవేశాలన్నీ ప్రభుత్వ నిబంధనల మేరకే జరుగుతాయని, ఇతర వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌ను సంప్రదించాలని రావు పేర్కొన్నారు.

# మురిసిన మువ్వన్నెల జెండా

## ఘనంగా 70వ గణతంత్ర దినోత్సవ సంబరాలు

***గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. వాడవాడలా జాతీయత చాటుతూ సంబరాలు చేశారు. అన్ని ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగరవేస్తూ గణతంత్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ చూపినవారికి అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పేదలకు అండగా వుంటూ పలువురు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.***



**స్వాతి ప్రమోటర్స్‌లో...**
మన దేశ చరిత్రలో జనవరి 26 అతి ముఖ్యమైన రోజు అని, మనకు రాజ్యాంగం ఏర్పడిన రోజు, ఈ రోజు మనం పండుగులా జరుపకోవాల్సిన అవసరం ఉందని స్వాతి ప్రమోటర్స్ చైర్మన్, టీడీపీ నాయకులు మెడపాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాలయ్యశాస్త్రి లేఅవుట్ లోని స్వాతి ప్రమోటర్స్ ప్రధాన కార్యాలయంలో ఆయన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో సంస్థ ఎండీ రమేష్ రెడ్డి, ఇ.డి. సురేష్ రెడ్డి, డైరెక్టర్ జి.రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.ఎస్.ఎన్.రాజు, వైస్ ప్రెసిడెంట్ ఎంబీఎన్ సత్యనారాయణ, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ది కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో...**
అక్కయ్యపాలెంలలోని బ్యాంకు ప్రధాన కార్యాల యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో బ్యాంకు చైర్మన్ పి.రఘునాధరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించారు. అనంతరం జాతీయ పతాక రంగులోని బెల్లూన్‌లను ఎగరువేశారు. సిబ్బంది ఖాతాదారులకు మెరుగైన సేవలందించడంలో ముందుండాలని సూచించారు. బ్యాంకు కేవలం ఆర్థిక లావాదేవీలను మాత్రమే నిర్వహించడం కాకుండా పలు సేవా కార్యక్రమాలను కూడా చేపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ బి.నాగేశ్వరరావు, సీఈవో కె.శ్యామ్‌కిషోర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## లంకపల్లి బుల్లయ్య కళాశాలలో...

స్థానిక డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో గణతంత్ర దినో త్సవం సంద ర్భంగా కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఆచార్య కె.సి. రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, కళాశాల ఎన్‌సీసీ త్రివిధ దళాలకు చెందిన విద్యార్థులు చేసిన గౌర వవందనం స్వీకరించిన ఆయన మాట్లాడుతూ భారతరా జ్యాంగంలో బహు విస్తీర్ణం గల ప్రజాస్వామ్య వ్యవస్థలో భారత దేశం విశిష్ట మైనదని, ఎందరోత్యాగధనుల కృషి ఫలితంగా మనందరం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సహనం శాంతి ప్రేమ అనే రీతిలో కుల,మతి,జాతి,వర్ణ, వైరుధ్యం లేకుండా వసుదైక కుటుంబంగా జీవనం గడపాలని, భవిష్యత్తులో విద్యార్థులే దేశ సమగ్రత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డా జి.మధుకుమార్, డైరెక్టర్ ఏసి, డా కె సత్య నారాయణ, డీన్స్, అసిస్టెంట్ డీన్స్, ప్రిన్సి పాల్స్, అధ్యా పకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యా ర్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. నైపుణ్యాభివృద్ధి అసిస్టెంట్ డీన్ డా.వి. రాధాదేవి వ్యాఖ్యా నంతో ఆద్యంతం ఆసక్తికరంగా జరిగిన ఈ సం రంభం, కెప్టెన్ బ్రహ్మానందరెడ్డి లెఫ్టినెంట్ లక్ష్మణబాబు లెఫ్టినెంట్ డా. బి.ఆర్.ఎస్.లక్ష్మణరెడ్డి, లెఫ్టినెంట్ రమాగోస్వామి 4ఆంధ్ర నేవల్ మెడికల్ యూనిట్) పర్యవేక్షణలో జరిగింది.






**విజయనగరంలో...**
గణతంత్ర రాజ్యంగా మనదేశం అనేక రంగాలలో గణనీయ పురోగతిని సాధించిందని విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ అన్నారు. స్థానిక పోలీస్ పెరెడ్ గ్రౌండ్స్‌లో 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్తమ సేవలందించిన అధికారులకు, జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థుల ప్రదర్శనలు, శకటాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

**శ్రీకాకుళంలో:** గణతంత్ర దినోత్సవాన్ని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదా నంలో జాతీయ పతాకావిష్కరణ జిల్లా కలెక్టర్ కె. ధనంజయ రెడ్డి ఘనంగా నిర్వహించిన అనంతరం సాయుధ దళాల నుండి గౌరవ వందం ఆయన స్వీకరించారు. ఎ.ఆర్. పోలీసులు, ఎన్.సి.సి., స్కౌట్స్ అండ్ గైడ్స్, తదితరుల పరేడ్ నిర్వహించారు. అనంతరం జిల్లా అభి వృద్ధి సందేశం అనంతరం వివిధ పాఠశా లల విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేసారు. జయహో అంటూ న్యూ సెంట్రల్ స్కూల్, శ్రీకాకుళం విద్యార్థులు, ఎచ్చెర్ల బాలయోగి ఆం ధ్రప్ర దేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల సత్యమేవ జయతే నృత్యాన్ని అద్భుతంగా అభినయిం చారు. భరతఖండం అనే నృత్యాన్ని టి.పి.ఎం.సి. హెచ్. స్కూలు విద్యార్థులు, ప్రణామం, ప్రణామం అం టూ గీతాంజలి పాఠశాల విద్యార్థులు, నేషనల్ ఇంటిగ్రేషన్ పై శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు నృత్యాన్ని అభినం దించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్దిదారులకు చెక్‌లు అందజేశారు.



**ఏవీఎన్ కళాశాలలో:** 159 సంవత్సరాల చరిత్ర కలగిన మిసెస్ ఏవీఎన్ కళా శాలలో 70వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రామానికి ప్రముఖ సీఏ, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఏ.సర్వేశ్వరరావు హాజరై తొలుత కళాశాల ఎన్‌సీసీ కెడెట్ల చేసిన పేరేడ్‌ను తిలకించారు. కళాశాల ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ డాక్టర్ ఎన్.రామకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు ఆర్ఐవో టి.నగేష్‌కుమార్, కళాశాల కరస్పాండెంట్ ఏవీ ఆదీప్ బానోజీరావు, ప్రిన్సిపాల్ ఆచార్య డి.విజయప్రకాష్, ఆర్.వి.రమణారావు, హైస్కూల్ హెచ్ ఎం వెంకటరావు, ఆచార్య ఎస్.శ్రీనివాసరావు, ఎన్.కృష్ణవేణి, అధ్యపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



**సీతంపేటలో:** సీతంపేట ఐటిడిఎ పరిధిలో యన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో పిఓ యల్. శివశంకర్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ కార్యక్రమాలుఅందేలా చేశామని తెలిపారు. ఇంకా గిరిజనులుకు చేరువ అయ్యేందుకు చర్యలు తీసు కుంటామని చెప్పారు. ఉత్తమ అవార్డులను, ప్రతిభా పురాస్తాలు పిఓ చేతులతో అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.



## దక్షిణ నియోజకవర్గంలో...

జీవీఎంసీ 28వ వార్డులో గౌరీ కమిటీ హాలులో జరిగిన గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని వార్డులోని ఏపీటిడ్‌కో లబ్దిదారులకు 80 మందికి దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ చేతులుమీదుగా పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు విల్లూరి తిరుమలదేవి, సత్య, మాధవి, గౌరమ్మ, కిరణ్మయి, జ్యోతి, లక్ష్మి, తులసి, మీన తదితరులు పాల్గొన్నారు.



**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...**
నాటి నాయకుల త్యాగ ఫలమే గణతంత్ర దినోత్సవం అని ద్రోణం రాజు శ్రీనివాసరావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, వుడా మాజీ చైర్మన్ సీఎస్ఎన్ రాజు, కాంగ్రెస్ నాయకులు తోట వాసుదేవరావు, సునంద, గుత్తుల శ్రీను, కన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

**విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో..**
దువ్వాడలోని విజ్ఞాన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ కళాశాల, విజ్ఞాన్ స్టీల్ సిటీ పబ్లిక్ స్కూల్ సంయుక్తంగా 70వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాయి. కళాశాల రెక్టర్ డాక్టర్ వి.మధుసూధన్‌రావు, సిఈఓ పవన్ కృష్ణ ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థు లను, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. మనం ప్రాథమిక హక్కులు ఉపయోగించుకోవాలంటే ప్రాథమిక విధులను నిర్వర్తించాలని అన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్బంగా నిర్వహించిన వ్యాస రచన, దేశభక్తి గేయాలు, నృత్యం, కవిత, వృక్తత్వ పోటీలలో గెలుపొందిన వారికి యోగ్యత పత్రాలు, బహుమతులు అందజేశారు. సుమారు 2500 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అరుంధతి, స్కూల్ ప్రిన్సిపాల్ కె.మాధురి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మధు సూధన రావు, డీన్స్, వివిధ విభాగాల హెడ్స్, సిబ్బంది పాల్గొన్నారు.





**37వ వార్డులో:** వార్డు పరిధిలో గల రంజిఏస్టేట్ గ్రామంలో రంజీ అభ్యుదయ సేవ సంఘం అద్వర్యంలో 70వ గణతంత్ర దినోత్స్వ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కార్యదర్శి యాదిగిరి విజయ, రంజీ అభ్యుదయ సేవ సంఘం సభ్యులు బి.అప్పారావు, పి. వెంకట్రావు, మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పిల్లలు, వృద్ధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




సంచలన వార్తా పత్రిక
లీడర్



విశాఖపట్నం

సోమవారం 28-1-2019



# ఈ తరానికి దిక్సూచీ

## ఆచార్య మొదలి నాగభూషణ శర్మ

జానపద రూపకాలే కాకుండా భారతీయ శాస్త్రీయ నృత్య రీతులను వివే చించి, సమీక్షించే ప్రజ్ఞా శాలి. ఆయన కృషికి గుర్తిం పుగా కేంద్ర సాహిత్య అకాడమీ, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా వంటి సంస్థల సభ్యుడిగా ఎంపిక చేసి గౌరవించాయి. పరి శోధకుడి గా, అధ్యాపకుడిగా ఆయన చేసిన నిర్విరామ కృషి ఈ తరానికి దిక్సూచిగా నిలు స్తుంది. నాటకరంగంలో ఆయన నడిచే ఒక విజ్ఞాన సర్వస్వం. పాశ్చాత్య, భారతీయ నాట క రం గాలను ఔపోసనపట్టి తెలుగు నాట కరంగా న్ని ప్రభావితం చేసినవాడు ఆచార్య మొదలి నాగ భూషణ శర్మ. ఐదు దశాబ్దాల పాటు నటు డిగా, నాటకకర్తగా, ప్రయోక్తగా, పరి శోధ కుడిగా, విమర్శకుడిగా, అధ్యాపకు డిగా తెలుగు నాటకరంగంలో చెరగని సంత కమై కనిపిస్తాడు. ఆయన తెలంగాణ ప్రాం తాన్ని తన కార్యక్షేత్రంగా మలుచుకొని వరంగల్, హైదరాబాద్‌లలో అధ్యాపకుడిగా పనిచేస్తూనే నాటకరంగ వ్యాప్తికి అవిశ్రాం తంగా కృషిచే శాడు. ఉస్మానియా విశ్వవిద్యా లయం ప్రారంభించిన తొలిరోజుల్లో హరీంద్రనాథ్ ఛటో పాధ్యాయ, మఖ్దూమ్ మొహియిద్దీ న్, మంత్రి శ్రీనివాసరావు వంటి వారు నాటక రంగ వ్యాప్తికి తొలి పునాదులు వేస్తే, 1980 దశకంలో నాగ భూషణ శర్మ నాటకాన్ని విశ్వ విద్యాలయాల పీఠాలపై అధిరోహింపజే శాడు. భారతీ య నాటకరంగంలో తనకంటూ ఒక పేజీ సృష్టించుకున్న నాగభూషణ శర్మ సుదీర్ఘ నాటక ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లను దాటి ఈ నెల 15న తన జీవన నాటకరంగం నుంచి నిష్క్రమించి నాటకరం గానికి తీరని లోటును మిగిల్చాడు. 1936 జూలై 24న సుబ్రహ్మణ్యం, కామేశ్వరమ్మ దంపతులకు జన్మించారు. తండ్రి స్ఫూర్తితో బాల్యంలోనే నాటకరంగం పట్ల ఆకర్షితులై కన్యాశుల్కం నాటకంలో మధురవాణి పాత్ర తో రంగస్థల వేదికను కనువిందు చేశాడు. గుంటూరులో కాలేజీ విద్యను అభ్యసించిన ఆయన ఉస్మాని యా విశ్వవిద్యాలయంలో ఆంగ్లంలో ఎం.ఏ. డిగ్రీని పూర్తిచేశారు. కాని నాటకరంగంలో ఉన్నత చదువులు అభ్యసిం చాలన్న తపన ఆయనను అమెరికాలోని ఇల్లినాయిస్ విశ్వ విద్యాలయానికి చేర్చింది. అక్క డ నాటక దర్శకత్వంపై ఎం.ఎఫ్.ఏ. కోర్సు పూర్తిచేయ డమే కాకుండా అమెరికన్ నాటకాలపై పీహెచ్‌డీ. అందుకున్నారు. నాగభూషణశర్మ వరంగల్ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ లెక్చ రర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత పదోన్నతిపై ఓయూ ఆంగ్ల శాఖలో రీడర్‌గా చేరారు. ఆ సమ యంలోనే వైస్ చాన్సలర్ ఆచార్య జి.రా మిరెడ్డిని ఒప్పించి ఓయూలో నాటక కోర్సు ను ప్రారంభించడంలో కీలక భూమిక పోషించారు. అదే శాఖకు 1982లో ఆచా ర్యుడిగా ఎంపికై తొలి అధిపతిగా నియమి తులయ్యా రు. రాజా రాందాస్, చాట్ల శ్రీరా ములు వంటి ప్రతిభామూర్తులతో కలిసి ఉస్మానియా రంగస్థల శాఖను ఆధునిక ప్రయోగశాలగా మార్చారు. అంతకుపూర్వం 1960 దశకం లో తెలంగాణకు చెందిన మంత్రి శ్రీనివా సరావు ఆంధ్ర విశ్వవిద్యా లయ రంగస్థల శాఖను ఆధునిక నాటక ప్రయోగాలకు తొలి బీజం వేస్తే దాన్ని అందిపుచ్చుకొని నాగభూ షణశర్మ హైదరా బాద్‌లో నవ్య నాటకాల ఆవిష్కరణకు తెరతీ శాడు. ఆయన వారస త్వంగా చాట్ల శ్రీరా ములు, ఆచార్య డి.ఎస్. ఎన్.మూర్తి కొనసా గించారు. ఆయన స్కూల్ నుంచే తనికెళ్ళ భరణి, తల్లావఝుల సుందరం, ఆచార్య ప్రసాదరెడ్డి, ఆచార్య భిక్షు, యాదగిరి వంటి వారు వెలుగులోకి వచ్చారు. ఆయన పర్య వేక్షణలో తనికెళ్ళ రాసిన గో గ్రహణం వంటి ఎన్నో నాటకాలు ఉస్మానియా నాటక శాఖలో పురుడు పోసుకొని తెలుగు నాట ప్రఖ్యాతి పొందాయి. నాటి బ్రిటిష్ రెసిడెన్సీ భవనం నేటి ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణాన్ని వేదికగా చేసు కొని తాను అనువాదం చేసిన రాజా ఈడిపస్ నాటకం స్వీయ దర్శకత్వంలో ప్రదర్శించ బడింది. తెలుగు నాటక చరిత్రలో ఈ ప్రదర్శన అత్యుత్తమ ప్రదర్శ నగా మన్ననలు పొందింది. 1988లో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రారంభిం చిన రంగస్థల శాఖకు తొలి శాఖా ధిపతిగా, డీన్‌గా సేవలందించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగ స్థల విభాగానికి 1996లో శాఖాధిపతిగా నియ మితులయ్యారు. ఆయన అక్కడ పనిచేసిన కాలంలోనే చంద్ర శేఖర కంబార కన్నడంలో రాసిన నాటకాన్ని సాంబశివ ప్రహసనంగా తెలుగు లోకి అను వదించారు. ఈ నాటకా న్ని తల్లా వఝుల సుందరం దర్శకత్వంలో విద్యార్థులు ప్రదర్శిస్తే ప్రేక్షకులే కాదు విమర్శకుల ప్రశంసలందుకున్నది. ఇతర భాషా నాటకాలను తెలుగులోకి అనువదించ డంలో ఆయన సృజనాత్మక రచయితగా ఖ్యాతిగాంచారు. ఇబ్సన్ రాసిన డాల్స్ హౌజ్‌ను బొమ్మరిల్లుగా, బెక్ట్ రాసిన కకేసి యన్ చాక్ సర్కిల్‌ను తెల్ల సున్నగా, శా మ్యూల్ బకెట్ రాసిన నాటకాన్ని దేవుడయ్య వస్తాడటగా అనువదించాడు. గిరీష్ కర్నాడ్ తుగ్లక్ వంటి నాటకాలను తెలుగులోకి అనువదించడమే కాకుండా దాదాపు 50కి పైగా ఇతర స్వతంత్ర నాటకా లు రచించా రు. నాగభూషణశర్మ తెలుగు నాటకాలే కాకుండా ఆంగ్ల నాటకాల ప్రదర్శ నకు హైద రాబాద్ డ్రమెటిక్ సర్కిల్‌తో జతకట్టారు. ప్రయోక్తగా అనేక నాటకాలను హైదరాబాద్ లోనే కాకుండా దేశంలోని ముఖ్య నగరాల్లో ప్రదర్శించారు.

ప్రతి సోమవారం

# రైటర్స్ అకాడమీ

## వారం వారం విపుల సాహిత్య విహారం



# అమ్మంటే.. అమ్మే

లోకాన్ని పరిచియం చేసే
తొలి గ్రంథం అమ్మేగా
ఆమె మన పాలిట బ్రహ్మయేగా
తొలి అడుగు తడబాటు కనిపెట్టి
వేలు వూతమిచ్చిన వూతకర్రయేగా
నీ కలలకు వూతం ఆమె జీవితమేగా..
గోరుముద్ద రుచి చూసి
కారమెక్కువైనదేమో కనిపెట్టే
మమకార మూర్తి తానేగా
మన రూపలావణ్య కర్త అమ్మేగా...
మనుషులందరిని మనకు చుట్టాలని చెప్తూ
వరుస కలిపి పిలిపించి బంధాలు అల్లించే
ఆదర్శమాత ఆమేగా,అనుబంధ మాలలల్లేగా..
కష్ట సుఖాలు లలోన వచ్చు కంటినీరు నదిమిపెట్టి
పెదవులలో వెన్నెల మధువులొలికించటమెలాగో
మనకు నేర్పిన సహనమూర్తి తానేగా,సంసార సూక్తి నేర్పేగా
పుస్తకాలలోని అక్షరాలు గురువు నేర్పిస్తే
వాటిని మస్తకములో అమర్చుకొనుట నేర్పిన
తొలి గురువు తానేగా..అమ్మ ఒడి మన
తొలిబడియేగా..
తప్పొప్పులు తారతమ్యం ,మంచిచెడులు ,మానవత్వం
ఎవరికెవరు,చివరికెవరు,మనమెవ్వరు,మాన్యితులెవ్వరు
మహిలోన పూజ్యనీయులెవ్వరు,మనసుకు దగ్గర ఎవ్వరు
అన్ని తన కళ్లతోనే ఆచి,తూచి నేర్పించే
అమృతమూర్తి ఆమేగా.
అన్ని నేర్పిన అమ్మకు,తుదకు ఒడిలినకాయాన్ని వదిలేవరకు
తడబడు నడక ఆగేవరకు,అలసినగుండె విశ్రాంతిని కోరువరకు
బ్రతకడమేలాగో నువ్వునేర్పలేవా..తన అడుగుకి రక్షగా
నువ్వు వుండలేవా..ఆది గురువుకు నువ్వు అడగకున్న
"గురుదక్షిణ' ప్రేమతో అందించలేవా......?



-పి.మాధవి

# దాసరి విగ్రహానికి ఐదు గజాల స్థలం ఇవ్వలేదు

## మోహన్‌బాబు

"దాసరి నారాయణరావు స్మారకంగా సొంతూరులో కాంస్య విగ్ర హాన్ని ఆవిష్కరిస్తుంటే, ఆయన ఎంతో సేవ చేసిన హైదరాబాద్‌లో మాత్రం విగ్రహం కోసం ఐదు గజాల స్థలం కూడా కేటాయించలేద"ని ప్రముఖ నటుడు మోహన్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. దాసరి సొం తూరు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో ఆయన కాంస్య విగ్రహాన్ని



మోహన్‌బాబు శనివారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ తమ కుటుంబం నెత్తిన పాలుపోసిన పాలకొల్లు ప్రజలను ఎన్నడూ మరిచి పోన న్నారు. భక్తవత్సలం నాయుడుగా ఉన్న తనకు మోహన్ బాబుగా నామకర ణం చేసి హాస్యనటు డిగా, విలన్‌గా, కథానా యకు డిగా అవకాశాలిచ్చి ఉన్నతస్థా యికి తీసుకెళ్లిన దాసరి నారా యణ రావును చిత్ర పరిశ్రమకు అందించిన ఘనత పాలకొల్లుదన్నారు. అగ్ర కథానాయకులు కూడా అవకాశాల కోసం దాసరిని ప్రాధేయపడేవారని అన్నారు. దాసరి ఓ మహాగ్రంథమని అభివర్ణించారు. దాసరి గౌరవార్థం పాలకొల్లుకు చెం దిన ప్రతిభావంతులైన విద్యార్థులకు తన విద్యానికేతన్ కళాశాలలో ఇంజినీరింగ్ వరకు చదివిస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ఎంపీ, నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ దాసరి దర్శక త్వంలో దాదాపు 40 సినిమాలు చేసిన ఘనత తనకే దక్కిం దన్నారు. కృషి, దీక్ష, పట్టుదల ఉంటే అసాధ్యమంటూ లేదని దాసరి నిరూపిం చారన్నారు. పాలకొల్లు వాసులంతా ఈ సూత్రాన్ని అనుసరించి మంచి భవిష్యత్తు పొందాలని ఆకాంక్షించారు. పాలకొల్లు శాసన సభ్యు డు నిమ్మల రామానాయుడు, ఏపీ మంత్రి గంటా శ్రీనివా సరావు, సినీన టులు ప్రభ, శ్రీకాంత్, శివాజీరాజా, కవిత, హేమ, సంగీత దర్శకుడు కోటి, దర్శకులు రవిరాజా పినిశెట్టి, రేలంగి నరసింహారావు, ధవళ సత్యం, నిర్మాత సి.కళ్యాణ్ పాల్గొన్నారు.



# నిదురించే తోటలోకి

'నిదురించే తోట లోకి 'ఈ పేరును శీర్షికగా మలచుకున్న తీరులోనే మనకో లయ వినిపి స్తుంది ........ ఓ చిన్న సంగీతపు సవ్వడి మనసును స్పృశిస్తుంది ... నిదురించే తోటలోనికి పలకరించను వచ్చిన ఓ కోయిలమ్మ పాటలాగే ఆద్యంతం హాయిగా చదివించే మాధుర్యం ఈ నవలలో ఉంది. మన్నెం శారద గారి 44 వ నవల ఈ 'నిదురించే తోట లోకి ' శారద గారు రచయిత్రి మాత్రమే కాదు మంచి చిత్ర కారిణి కూడా, ఇంకా నాట్య శాస్త్రంలో కూడా ప్రవేశం ఉంది. దాదాపు వెయ్యికి పైగా కథలు,ఫీచర్స్, వ్యాసాలు అనేక టీవీ సీరియళ్లకు కథలు, మాటలు రాసారు. ఉత్తమ రచ యిత్రిగ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ నుండి అవార్డు అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ నాటక కళా సమితి నుండి స్టార్ రైటర్ అనే అవార్డు , అమృత లతా అపూర్వ అవార్డ్స్ వారి నుండి లైఫ్ అచీవ్మెంట్ అవార్డు , ఇంకా అనేక నంది అవార్డ్స్ అందుకున్నారు. ఆర్ అండ్ బి లో ఇంజనీర్ గా పనిచేసి, వాలంటరీ రిటైర్మెం ట్ తీసుకుని ప్రస్తుతం హైదరాబాద్ లో ఉంటున్నా రు.'నిదురించే తోటలోకి ' నవల చదివిన తరువాతత, ఒక రోజంతా నేను మౌనంగ ఉండి పోయాను.... ఒక రకమైన ట్రాన్స్‌లో ఉన్న ఫీలింగ్ ..ఏదైనా నవల చదివే టప్పుడు పాఠకులు అందులో నచ్చి న ఏదో ఒక పాత్ర లోకి వెళ్ళిపోతారు. కానీ నేను మాత్రం ఆ నవల చదువు తున్నంత సేపు ప్రతి సన్నివేశాన్ని దగ్గరుండి చూసిన టువంటి అనుభూతికి లోనయ్యాను.

ప్రేమ కథే కావచ్చు ... అందులో మానవ సంబం ధాల గురించి చెప్పిన తీరు ఏంతో హృద్యంగా ఉంది. రచయిత్రి ప్రతి పాత్రను శిల్పి లా చెక్కారు . ఈ నవల ముఖ్యంగ మూడు పాత్రల చుట్టూ తిరుగుతుంది వరూధిని, సరోజిని , హేమంత్ ..... జీవితాన్ని నరకం చేయటానికి ఎక్కడో ఉన్న విలన్స్ అవసరం లేదు.... అదే విధంగా ఏ కత్తో, గన్నో కూడా అవసరం లేదు..... మనసు నిండా విషం నింపుకున్న మనుషులు మన ఇంట్లోనో, మన ఆఫీస్ లోనో, మన మిత్రులుగానో ఉంటే చాలు.... జీవితం సుడిగుండంలో చిక్కుకున్న నావగా మారడానికి , కూకటివేళ్లతో పెకిలించబడిన వృక్షంలా ఒరిగి పోవటానికి .....ఇందులోని పాత్రలు మనకెంతో సుపరిచిత మైనవిగా అనిపిస్తా యి..... సరోజినీ , వరూధిని పాత్రలు ఎంతో ఉన్నత వ్యక్తిత్వం గల పాత్రలుగా మలిచా రు కవయిత్రి . ఏమీ చదువు కోని సరోజినీ ఆలోచన విధానం , ఆమె వ్యక్తిత్వం ఎం తో గొప్పగా మలిచారు. ప్రతి క్షణం విధి చేత వంచింప బడుతున్న వరూధిని మానసిక సంఘర్షణను చదువు తున్నంత సేపు మన కళ్ళను ఓ తడి పలకరిస్తూనే ఉంటుంది . అన్ని పాత్రల మధ్య నలిగి పోయే పాత్రగా హేమంత్ ను మలిచిన తీరు కూడా ఒక అద్భుతమే ... నవల చదవడం పూర్తి చేశాక కూడా అందులో పాత్రలు కొద్దిరోజుల వరకు మన ఊహలో మెదులుతూనే ఉం టాయి. శరీర ఆకర్షణకు కానీ , డబ్బు లావాదేవీలకు కానీ ఆకర్షించబడని ఓ ఉన్నతమైన ప్రేమను రచయిత్రి ఈ నవలలో చూపించారు.



# ఇదే నా నివేదన...

(నా పంచప్రాణమా ఇదే
ఈ జన్మకి నా నివేదన...)
అనురాగ వర్షంలో బ్రతుకంతా తడిపేసి
ఐదోతనానికి అర్థం నీవయ్యావు...
నా తనువులోని అణువణువుకి
తపనల రుచి చూపించి తనివితీరా
తాపం తీర్చే తాపసి నీవయ్యావు...
నా మనసులోని ప్రతీభావం ప్రతిఫలించే
గడియగడియకి ఇనుమడించే ఇనబింబమల్లే
నా నిజ సుఖ జీవన ప్రతిబింబం నీవయ్యావు...
ఆలుమగల అన్యోన్యతకి ఆదర్శదాంపత్య
వ్యక్తతకి మూర్తీభవించిన మూర్తిత్వ శిఖరపు
అంచువి నీవయ్యావు...
ముద్దులొలికే బుజ్జిబుజ్జి రత్నమాణిక్యాలంటి
ముద్దుకారే బొద్దుకూనలతో బొజ్జ పండించావు...
చదువు సంస్కారంలో నిన్నుమించేలా
అహోరాత్రాలూ ఆరాటపడుతున్నావు...
కట్టుకున్నోడివైనా కన్నతండ్రిని మించి నేచేసే
తప్పొప్పుల్ని కడుపులో దాచుకుని మన్నిస్తూ
మనసారా కంటిరెప్పవై కంటిపాపలా నను
కాచుతున్నావు...
నడిచే దైవమే నాపట్ల నీవని నా అంతరంగం
అహర్నిశలూ అర్థమయ్యేలా ఘోషిస్తున్నా...
కలిసొచ్చే కలియుగానికి వరమిచ్చే జతగాడిలా
ఏ జవరాలో జాణతనంతో నిను
ఎగరేసుకుపోతే...????
ఆ ఊహే... నీ వియోగం...
బొందిలో ప్రాణం ఉండగా
నేనెలా తాలగలను నా పూర్వజన్మ
నోముల సుకృత ఫలమా...
నీ గురుంచి నీకు తెలీదు
నీవో వజ్రపు తునకవి
తన్మయాల తేనెతుట్టెవి
అనుబంధాల పెట్టెవి
మానవత్వపు కలశంవి అందుకే...
అసూయ అనుమానం నాకన్నా ముందు పుట్టి
సమపాళ్ళలో కలిసిన గడుసు ఇల్లాలినై...
నిన్ను సూటిపోటి మాటలతో పూటపూటకి
రోకటిపోటు మాటలతో రంపపుకోతకి గురిచేసినా...
కలుషితం లేని మదితో సదా నన్ను అంతే
ఆదరిస్తున్న మీ ఔన్నత్యము ముందు మోకాళ్లపై
మోకరిల్లుతూనే ఉన్నా కన్నా నా హృదిగుడిలో...

-బంగారు కల్పగురి

# సుమధుర గాయని హరిణి


దక్షిణాది చిత్ర పరిశ్రమలో మంచి పాపులారిటీ సంపాదించిన గాయనీమణులలో హరిణి ఒకరు. సిని మా పాటలతో పాటు శాస్త్రీయ సంగీతం కూడా పాడ తారు. తెలుగు, హిందీ, కన్నడ, మళయాళంలో అనేక పాటలు పాడినా తమిళంలో పాడిన పాటలు ఆమెకు మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. చెన్నైలో పుట్టిన హరిణి ప్రముఖ శాస్త్రీయ కళాకారులు రాధా విశ్వనాధన్, గౌరీల వద్ద కర్ణాటక సంగీతంలో ఓనమాలు నేర్చుకున్నారు.

తరువాత సుధా రఘునాధన్, సుగుణా పురుషోత్త మన్ వద్ద శిక్షణ తీసుకున్నారు. నాలుగేళ్ళ వయసు నుండే పాడటం మొదలు పెట్టిన హరిణి, స్కూలు స్థాయిలో అనేక పోటీల్లో పాల్గొని బహుమతులను అం దుకున్నారు. అలా ఒకసారి ప్రముఖ సంగీత దర్శకులు ఎ.ఆర్.రహ్మాన్ చేతుల మీద బహుమతి అందుకు న్నారు. సంగీత పోటీలో బహుమతి పొందిన పిల్లలకు ఒకసారి వాయిస్ రికార్డింగ్ చేస్తున్నప్పుడు హరిణి కూడా వెళ్ళారు. అప్పుడే సుహాసిని మణిరత్నం హరిణితో 'ఇందిర' సినిమాలో "నీల కైగరాతు" పాట పాడిం చారు. ఇలా హరిణి 13 ఏళ్ళకే సినీ నేపథ్య గాయనిగా మారా రు. ఆ తరువాత ఆమె వెను తిరిగి చూసుకునే అవసరం రాలేదు. మళ్ళీ రెహ్మాన్ సంగీతంలోనే 'ఇండియన్ (తెలు గులో 'భారతీయుడు)'లో "టెలిఫోన్ మనిపోల్" అనే పాటకు అవకాశం ఇచ్చారు. కర్ణాటక సంగీతం తప్ప సినీ సంగీతం తెలియని తను సినిమా ల్లో మంచి పాటలు పాడే అవకాశం దేశం గర్వించదగ్గ సంగీత దర్శకుని ద్వారా రావడం ఆనందంగా ఉందం టారు హరిణి. దక్షిణాది భాషల అన్నింటిలోకి తమిళం లోనే ఎక్కువగా పాడారు. ఎన్నో స్టేజ్ షోలలో ప్రదర్శ నలు ఇచ్చిన ఈమె ప్రదర్శన సమయంలో ఎలాంటి రిఫరెన్స్ లేకుండా పాడతారు.ఎందరో ప్రముఖ సంగీత దర్శకుల సారథ్యంలో ఇప్పటి వరకు హరిణి ఎన్నో పాటలు పాడిన ఈమె తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో 35కి పైగా భక్తి గీతాల క్యాసెట్లకు కూడా పాడారు. అనేక ప్రముఖ, వర్ధమాన గాయనీ గాయకు లతో పాడిన హరిణి సహ నేపథ్యగాయకుడు టిప్పును వివాహం చేసుకున్నారు.'రావోయి చందమామ'లో "నందనం దనా" అనే పాటతో తెలుగు సినీ సంగీ తంలో అడుగు పెట్టిన ఈమె 'ఘర్షణ' చిత్రంలో 'అంద



గాడా అందగాడా' అనే పాటతో తెలుగు సంగీత ప్రియులను ఎంతగానో అలరించారు. ఈ పాట గురిం చి మాట్లా డుతూ ఇది సాహిత్య మహిమా, స్వర ప్రతి భా, సంగీత మాయా అనే సందేహం ఎవరైనా వెలిబు చ్చితే అన్నీ కలిస్తేనే ఈ పాటను ఎంజాయ్ చేయగల మని చెబుతారు హరిణి.

'నరసింహనాయుడు'లో 'లక్స్ పాపా లక్స్ పాపా' వంటి ఫాస్ట్ బీట్ పాడిన ఈమె 'గుడుంబా శంకర్'లో 'ఏమంటారో' అంటూ మెలోడీని, '100% లవ్'లో "తిరుతిరు గణనాథా" అంటూ పూర్తి శాస్త్రీయ సంగీతాన్ని శ్రోతలకు వినిపించారు. 'ఖుషి' చిత్రంలో "చెలియా చెలియా", 'అన్నయ్య'లో "హిమసీ మల్లో హల్లో", 'మురారి'లో "ఎక్కడ ఎక్కడ ఉన్నది తారక", 'నువ్వు నాకు నచ్చావు'లో "ఉన్నమాట చెప్ప నీవు ఊరుకుంటె ఒప్పుకోవు", 'కలుసుకోవాలని'లో "తళతళమని", 'ఉల్లాసంగా ఉత్సాహంగా'లో "నా ప్రేమా", 'సైనికుడు'లో "ఓరుగల్లుకే పిల్లా పిల్లా", 'బాడీగార్డ్'లో "జియజలే" 'డమరుకం'లో "నేస్తమా నేస్తమా", 'కో అంటే కోటి'లో "బంగారు కొండ", 'బ్రదర్స్'లో "రాణి రాణి", 'లెజెండ్'లో "తంజావూరు" వంటి పాటలతో సినీ సంగీత ప్రియులను అలరించారు. హదయానికి హత్తుకునేలాంటి పాటల్ని పాడిన హరిణి ఇప్పటి వరకు రెండు వేలకు పైగా పాటలు పాడారు.



వేటూరి వైభవం

# జీవన వాహిని పావనీ

జీవన వాహిని పావనీ ...కలియుగ మున కల్పతరువు నీడ నీవనీ... కనులం తుడుచు కామధేను తోడునీవని... వరము లిచ్చి శుభములిచ్చు గంగాదేవి...నిను కొలి చిన చాలునమ్మ సకల లోకపావని చక్కని సాహిత్యం, శ్రావ్యమైన సంగీతం, శాస్త్రీయ మైన సంగీత సాహితీ స్వరూపం కరువవుతున్న కమర్షియల్ యుగంలో గంగోత్రి చిత్రం లో ఒక మంచి పాటను, ఒక సత్సాహిత్యాన్ని శాస్త్రీయ సంగీతానికి బాసటగా చక్కని గీతాన్ని రాసే అవకాశం వేటూరికి కలిగింది. ఈ పాట ఇంత పవిత్రంగా ఉండటానికి కారణం పతిత పావనము, పరమ పవిత్రము అయినటువంటి గంగోత్రిని గురించి రాసింది కావడం. ఈ పాటలో కీరవాణి సంగీత వైదుష్యం, సమయ స్ఫూర్తి ఎంతగానో కన్పిస్తుంది. ఆదేమిటంటే అమృతవాహిని అయినటువంటి గంగోత్రిని ఏ రాగం అభిషేకించగలదు? ఏ రాగామృతంతో అభిషేకించాలి? దానిని ఆకాశగంగతో తుల్య మైనటువంటి, అంతకన్న అపురూపమైనటువంటి, అరుదైన టువంటి అమృతంతో మాత్రమే అభిషేకించాలి, అందుకే అమృతవర్షిణి' రాగాన్ని ఎన్నుకుని కీరవాణి ఈ గీతానికి సంగీతాభిషేకం చేశాడు. ఇక ఈ సన్నివేశం గంగా నదిలో హీరోయిన్ చేసే అభ్యంగన స్నానం, ఏవో దోషాలు పోవ డానికి. రాఘవేంద్రరావు చెప్పినప్పుడు కీరవాణి ఈ ట్యూన్ వినిపించినప్పుడే వేటూరి వారికి బదరికా హిమప్రాం తం లోనూ, హృషికేశ, హరిద్వారాలలోనూ ఆ శీతల పునీత గంగా ప్రవాహంలో అభ్యంగన స్నానం మాచరించిన అను భవం కలిగిందట. పాటలో ఓ చోట గంగను హరిపుత్రి అని ప్రయో గం చేశారు ! నిజానికి విష్ణుపద గంగ, విష్ణుపాదాల నుండి ఉద్భవించినది, విష్ణు పాదమైనా, విష్ణు కరమైనా విష్ణువే గనుక, విష్ణువు పాదాల నుండి ఉద్భవించినది విషువులో నుండి జన్మ ఎత్తినదే అవుతుంది కనుక హరిపుత్రి అనటంలో తప్పు లేదని భావించి చేసిన ప్రయోగం ఆది, అదేవిధంగా 'విరజవాహిని' అని కూడా గంగా నదిని వర్ణించారు. హరి ద్వారం నుంచి భారత మైదానాలలోకి ప్రవహించే ఈ మహాన దిని "నీరజావాహిని'అనడంలోనే ఔచిత్యం ఉంది. అలాగే విష్ణు చరణమే తన పుట్టినిల్లుగా శివగిరికి చేరిన సురగంగ నీవని ఆకాశంబున నుండి శంభుని శిరంబు అందుండి శీతా ద్రి సుశకంబైన హిమాద్రి నుండి అనే పద్యం గుర్తు పెట్టు కుంటే, గంగానది ఎన్నెన్ని దశలలో ఏయే క్షేత్రాల ద్వారా, ఏఏ పేర్లతో వచ్చి సాగర సంగమం చేసిందో, ఎక్కడ ఎప్పుడు ఏ మహత్కార్యం ఆవిడ వల్ల జరిగిందో మనకు పురాణాల వల్ల తెలుస్తుంది, అలకనంద, భాగీరథ పేర్లతో ఆ గంగామాత ఏ విధంగా వారణాసి చేరి అనేకమంది కలినరుల కల్మషాన్ని పాపాలను హరించే పావనతోయాలతో సాగిపోయి సాగర సంగమం చేసిందో మనకు తెలుస్తుంది, సన్నివేశంలో గంగానదిలో పసుపు, కుంకుమలతో, పాలు,పన్నీటితో, శ్రీగంధంతో, పంచామృతాలతో ఈ కథానాయిక చేస్తున్న స్నానమే గంగమ్మకి జరుగుతున్న అభ్యంగనం అభిషేకం కనుక ఆ వర్ణనలు రాసారు. శివుని జటలనే తన నాట్య జతు లుగా జలకమాడి మానవుల గండాలను పాపాలను కడిగివే యగా మునిగినట మూడు మునకలే చాలుగా జలదీవెన ఒలకపోసే జననీ గంగాభవానీ...ఈ జలపార కూడా ఈ చక్కని గీతం సాహిత్యపరంగా చాలా గొప్పది అలాగే సంగీత పరంగా కూడా, ఆక్షరాలన్నీ, ప్రవహించే గంగానదిలా సుడులు తిరుగుతూ కొండకోనలలోంచి ఉరవడిగా, వడివడిగా పరుగులు తీస్తూ వస్తున్న వాహిని, ఆవిడ ఉరుకులలో పరుగు లలో వినిపించే స్వరలహరికలను. ఆలా మానస శ్రవణానికి



వినిపింపజేసే చక్కని సంగీతంతో చేయి కలుపుతూ సాగిన సాహిత్యం ఇది. ఇది మన అపర శ్రీనాధ వేటూరి విరచితం. మన భాగ్యం. నదులను గురించి సిరిసిరి మువ్వ' లో 'గోదా రల్లే ఎన్నెట్లో గోదారల్లే ' పాట దగ్గర్నుండి మొన్నటి "సీతారా మయ్యగారి మనుమరాలు' లో గోదారి గంగ భూదారి గంగ' అని వర్ణిస్తూ ఓ వడవ పాట రాసినా, 'ఆశాజ్యోతి' చిత్రంలో రమేష్ నాయుడు సంగీత దర్శకత్వంలో పడవెళ్ళిపోతున్నా నీరుండిపోయిం ది నీటి మీద రాత రాసీ నావెళ్లిపోయింది' అని రాసి, "దశ తిరిగింది' అనే చిత్రంలో 'అందాల నా గవలి అలల శృంగారరస రాజధానిలలి ' అనే యుగళగీతాన్ని రాసినా, అటు తర్వాత 'జీవనగంగ' చిత్రంలో 'తానేడి పుట్టిందో ఈ గంగ, మా వాడకొచ్చింది తరలి గంగమ్మ' అనే పాట రాసినా, 'మరో సీత కథ' లో"నా వాలు జడ కృష్ణవేణి, నా సిగ పూలు ఎన్నెలా గోదారి' అని ప్రయోగాలు చేసినా, ఏ నది గురించి రాయాలన్నా ఇవన్నీ నదులతో గల వ్యక్తిగతమైన అను బంధాన్ని వాటిపై వేటూరికి గల అనురాగాన్ని మమకారాన్ని వ్యక్తీకరించుకోవటానికే .

(కొడుకుల శ్రీనివాస్)

విశాఖపట్నం

లీడర్

సోమవారం 28-1-2019



# అందరి సంక్షేమం.. బాబు లక్ష్యం

## ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో టీడీపీ ర్యాలీ



**ఎన్.ఏ.డి, న్యూస్‌లీడర్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల పట్ల మంచి ఆదరణ లభిస్తుందన్న నేపద్యములో స్థానిక 67 వార్డ్ టీడీపీ యువనాయకుడు శరగడం అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ ఏ డి జంక్షన్ నుంచి గోపాలపట్నం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యుడు పి గణబాబు హాజరయ్యి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎన్ఏడి జంక్షన్ నుండి బుచ్చిరాజు పాలెం, బాజీ జంక్షన్, పాత గోపాలపట్నం, గోపాలపట్నం పెట్రోల్ బంకు వరకు ఈ ర్యాలీ కొనసాగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ఎన్నో పథకాలను అందిస్తు న్నారని వాటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ముఖ్యంగా యువతకు నిరుద్యోగ భృతి, డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ ద్వారా రూ 10 వేలు అందేజేత, అదే విధంగా రెట్టింపైన పింఛన్ల ద్వారా ఎంతోమంది వృద్ధులు వికలాంగులు హర్షం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మన ముఖ్యమంత్రి యువతే అభివృద్ధి నయంగా ఎన్నో పథకాలు ఇచ్చారని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షుడు నమ్మి వెంకట కృష్ణమూర్తి యాదవ్( నమ్మి శ్రీను) నగర కార్యదర్శులు బొమ్మిడి శ్రీను, నరవ పైడిరాజు ,యలమంచి ప్రసాద్ మరియు అధిక సంఖ్యలో యువనాయకులు యువత పాల్గొన్నారు.

## కళాకారులను

# ప్రోత్సహించాలి

## సినీ దర్శకులు ఎం.వి.రఘు



**విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెందుర్తి సుజాతనగర్‌లో గల బి.హెచ్.పి.వి.కాలనీ కమ్యూనిటీ హాలు నందు సత్‌గీత్ క్రియేషన్స్ అధినేత ఆర్.గణేష్ రథో సారధ్యంలో కోలాటం, కూచిపూడి, భరతనాట్యం, వెస్టరన్ డ్యాన్స్ వంటి వివిధ సాంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ దర్శకులు ఎం.వి.రఘు హాజరై మాట్లాడారు. ప్రతీ ఒక్కరు కళాకారులను ప్రోత్సహించాలన్నారు. మన సాంస్కృతిక కళా వైభవానికి పాటుపడేది ఒక్క కళాకారుడేనని హితవు పలికారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతిక వైభవానికి కృషి చేసే కళాకారులను ఆదరించి వారి ఉన్నతికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితులుగా రవితేజ తదితరులు పాల్గొని ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవ టాలెంట్ హంట్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారందరికీ ముఖ్య అతిథి ఎం.వి.రఘు, ఇతర అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలు ప్రతినిధులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రావాలి జగన్.. కావాలి జగన్

**ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ :** వైస్సార్సీపీ అంబాటి సైలేష్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఆదివారం 100 కార్లు ,250 బైకులుతో 39 వార్డు నుండి ర్యాలీ నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకుడు సనపల చంద్ర మౌళి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అర్అండ్‌బీ జంక్షన్ నుండి బయలుదేరి 350 మంది ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక యూత్ ఫోర్స్ నాయకుడు అంబాటి సైలేష్ మాట్లాడుతూ నాటి యువత ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలను ఆకర్షితులై యువత ఈ రోజు కెకె రాజు సమక్షంలో పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలను ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. అధికార పార్టీ పార్టీ మోసపూరిత హామీలను ఎండగట్టే విధంగా ప్రతి ఒక్కరి గడప గడపకు వెళ్లి పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను అర్థమయ్యేలా ప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ఉత్తర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు నంబల్లా ఈశ్వరరావు, రొయ్య వెంకటరమణ, సునీత, అధిక సంఖ్యలో మహిళలు స్థానికులు ఉన్నారు.

# ఆరిలోవలో నవరత్నాల ప్రచారం



**విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :** ఆరిలోవ భగతసింగ్ నగర్, లక్ష్మి పార్వతినగర్ పరిసర ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ నవరత్నాలు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు స్వయంగా కలుసుకొని వారి సాధక బాధలును తెలుసుకుంటూ, నవరత్నాలుతో కూడిన కరపత్రాలను అందజేశారు. ఉదయం నుంచి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మీ కుటుంబ సభ్యుడిగా మీలో ఒకడిగా ఒక అవకాశం ఎమ్మెల్యేగా ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా కొండవాలు ప్రాంతం కావడంతో తీవ్ర నీటి ఎద్దడి నిరంతరం ఇబ్బందులు పడుతున్నాం అని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వంపైన స్థానిక ఎమ్మెల్యేపైన నమ్మకం పోయిందని, ఎన్నిసార్లు చెప్పిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. అందరికి వైస్సార్సీపీ అండగా ఉంటుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని, కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# దశాబ్ధా కల నెరవేరింది

## అండర్ పాస్ వన్ నిర్మాణ పనులకు భూమి పూజ

**గోపాలపట్నం, న్యూస్‌లీడర్ :** పశ్చిమ నియోజకవర్గం 68వ వార్డు పాత గోపాలపట్నం రైల్వే అండర్పాస్ నిర్మాణం పనులకు ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే పథకం శెట్టి గణ బాబు వేలాది మంది ప్రజల మధ్యలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి ఈ రైల్వే అండర్పాస్ నిర్మాణం కోసం ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారన్నారు ఇక్కడ రైలు గేటు పెడితే సుమారు అరగంట నుంచి గంటవరకు ఉండిపోతుందని ఆ సమయంలో పాత గోపాలపట్నం లో ఉన్న ప్రజలకు ఎంతో కష్టంగా ఉందన్నారు ఆస్పత్రికి ఆఫీస్ కి కూలి పనులకు వెళ్లాలన్న గంటల తరబడి ఎక్కడ నిలిచి పోవాల్సి వస్తుంది అన్నారు కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా పోయాయన్నారు ఈ సమస్యపై నిరంతరం స్థానిక ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని తను కూడా ఈ సమస్యలపై కేంద్ర దృష్టికి తీసుకువచ్చి ఫ్రీడమ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ పనులకు ఆమోద ముద్ర వేయించాలన్నారు ఈ అండర్పాస్ వే మార్గం ద్వారా 180 వాహనం కూడా వెళ్లేటట్టు నిర్మాణం చేపడుతున్నారు ఇప్పటికే నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పూర్తిచేశామని పాత గోపాలపట్నం ప్రజల కష్టాలు నీటితో తీరు అన్నారు మూడున్నర కోట్ల తో నిర్మిస్తున్న పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశా మన్నారు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ సర్కారు మనకు సహకరిస్తే ఇప్పటికే రైల్వే జోన్ వచ్చేదన్నారు మనము నమ్మించి బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు విభజన హామీలు అడిగితే మన పై బాల చేస్తున్నారన్నారు మన రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండటంవల్ల సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు పింఛన్లు రెట్టింపు చేసి ఆర్థికంగా వారికి పెద్ద కొడుకుగా నిలిచారన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పట్నాల నూకరాజు దేశ నాయకులు పెతకంశెట్టి శ్యామ్ సుదాకర్ రమేష్ గంధ్రెడ్డిపెద బాబు దాడి అప్పారావు నారి పిన్ని సత్తిరాజు కోరాడ సన్యాసిరావు బొడ్డేపల్లి అచ్చం నాయుడు తదితరులుపాల్గొన్నారు

# శ్రీయ సో సెక్సీ



**పె**ళ్ళైతే హాటు.. ఘాటు ప్రదర్శనలకు గుడ్ బై చెప్పి కంచిపట్టు చీరలు.. పెద్ద బొట్టుపెట్టుకుని మేకోవర్ ఇవ్వడం అనేది గతంలో ఉండే ట్రెండ్. ఇప్పుడంతా లిప్పు లాకుల కాలం.. ఇన్స్టాగ్రాము సోకుల లోకం. ఈ కాలానికి తగ్గట్టు శ్రీమతులైన హీరోయిన్ లు కూడా బికినీలలో తమ సోయగాలను నెటిజనులకు ఆరబోస్తూ లైమ్ లైట్ లో ఉంటున్నారు. తాజాగా శ్రియ కూడా ఈ జాబితాలో చేరింది. శ్రియ కొన్ని నెలల క్రితం తన రష్యన్ బాయ్ ఫ్రెండ్ ను పెళ్లి చేసుకుందని తెలిసిందే. ఆ తర్వాత 'వీర భోగ వసంత రాయలు' అనే సినిమాతో అందరిని పలకరించింది గానీ ఆ స్ట్రోక్ తో జనాలు కాస్త తడబడ్డారు.. తికమకపడ్డారు. దాని సంగతి వదిలేయండి.. శ్రియ చాలా రోజుల తరవాత జేఎఫ్ డబ్ల్యు క్యాలెండర్ పై బికినీ తో దర్శనమిచ్చింది. బ్లాక్ అండ్ వైట్ ఫోటోలో మహాహాటి అన్నట్టుగా బికినీపై ఒక పారదర్శకమైన స్టోల్ లాంటిది కప్పుకుంది. ఇన్నేళ్ళయినా తన గ్లామర్ ను చెక్కుచెదరకుండా కాపాడుకోవడం మాత్రం గొప్ప విషయమే. పెద్దగా మేకప్ లేకుండా.. యాక్సెసరీస్ లేకుండా లూజ్ హెయిర్ తో సూపర్ పోజిచ్చింది. ఇరవై ఏళ్ళ పడుచు పిల్ల ఇలా పోజిచ్చిందంటే ఒకే అనుకోవచ్చు గానీ లేట్ థర్టీస్ లో ఉన్న శ్రియ.. పెళ్ళైన తర్వాత ఖజురహో శిల్పంలా పోజిచ్చి మరీ నెటిజనులు మెప్పిస్తోంది..యంగ్ జెనరేషన హీరోయిన్లకు పోటీ ఇస్తోంది.

# పాయల్ అదరహో



**న**టించిన తొలి సినిమాతోనే కుర్రకారు గుండెల్లో గుబులు రేపింది పాయల్ రాజ్ పుత్. వేడెక్కించే ఔట్ డోర్ (అరటితోట) సన్నివేశాలు ఘాటైన రొమాన్స్ తో మైమరిపించింది. ఆ తర్వాత ఈ అమ్మడు కెరీర్ పరంగా వెనుదిరిగి చూసిందే లేదు. టాలీవుడ్ లో మాస్ మహారాజా రవితేజ సరసన విఐ ఆనంద్ దర్శకత్వంలో నటిస్తోంది. అలాగే అటు తమిళంలో ఉదయనిధి స్టాలిన్ సరసన నటించేస్తోంది. ఈ సినిమాలు సెట్స్ పై ఉండగానే ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రానికి సంతకం చేశానని పాయల్ తెలిపింది. మరోవైపు మాతృభాష పంజాబీలో క్షణం తీరిక లేనంత బిజీ స్టార్ గా వెలిగిపోతోంది. అటుపై హిందీ మార్కెట్ పైనా పాయల్ కన్ను పడిందని తెలుస్తోంది. ఇదిలా ఉండగానే పాయల్ సోషల్ మీడియాలో నిరంతరం తన అభిమానులకు టచ్ లో ఉంటూ కంటిపై కునుకు కరువయ్యేలా చేస్తోంది. ఇన్ స్టా లో రెగ్యులర్ గా వేడెక్కించే ఫోటోల్ని అప్ లోడ్ చేస్తూ వాటికి ఆసక్తికరమైన క్యాప్షన్ ని ఇస్తోంది. ఇదివరకూ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చిన ఫోటోల్ని అప్ లోడ్ చేస్తే క్షణాల్లో వైరల్ అయిపోయాయి. తాజాగా సాగర తీరంలో సాగరకన్యగా మారి జలకాలాడుతున్న ఫోటోల్ని పాయల్ ఇన్ స్టాలో షేర్ చేసింది. రకరకాల భంగిమల్లో పాయల్ ఇచ్చిన ఫోజులు యూత్ ని కలవరపాటుకు గురి చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటోలు అభిమానుల సామాజిక మాధ్యమాల్లో జెట్ స్పీడ్ తో వైరల్ అయిపోతున్నాయి. మీకు మీరే మ్యాగ్జిమమ్ ఆస్వాధించండి అన్న క్యాప్షన్ తో బ్లాక్ కలర్ టూపీస్ లో రెచ్చగొట్టింది. పాయల్ ఇదే తీరుగా పెద్ద తెరపైనా చెలరేగిపోతే అనతి కాలంలోనే పెద్ద స్టార్ అయి పోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. డేరింగ్ అండ్ డ్యాషింగ్ ఆర్.ఎక్స్ 100 బ్యూటీ రగ్డ్ రాయల్ ఎన్ ఫీల్డ్‌లా .. పికప్ తో దూసుకు పోతుంద నడంలో అతిశయోక్తి కాదు.

# బుట్టబొమ్మ కేరాఫ్ గీత



**అందం నీపేరా ఆనందం నీ ఊరా**
**నందూరి నాయికివా శృంగార దేవతవా**
**నిన్ను ప్రేమించానె ఓ మైనా**
**అందం నీపేరా ఆనందం నీ ఊరా**
**రావా ఒడి చేర ప్రేమించ మనసారా**

చిరునవ్వుతో సినిమాలోని ఈ పాట గీత(రష్మిక)కు పెర్ఫెక్ట్ యాప్ట్. ఇదిగో ఇలా బంగారు బ్లౌజు- పచ్చ పరికిణీ లో కొంటెగా కుర్రకారును తెగ కవ్విస్తోంది. అందానికి చిరునామాగా ఆనందానికి కేరాఫ్ అడ్రెస్ గా కనిపిస్తోంది. నటించిన తొలి సినిమా (ఛలో) తోనే తెలుగు యువతలో ఫాలోయింగ్ సంపాదించుకుని అటుపై గీతగోవిందం నాయికగా మెరుపులు మెరిపించింది. గీతను ప్రేమించని యువకుడు లేడు అనేంతగా ఫాలోయింగ్ తెచ్చుకుంది. దేవదాసు సినిమాలో నాని సరసన నటించి మెప్పించింది.

చాలా తక్కువ సమయంలో ఎక్కువ ఫేం సంపాదించిన నవతరం నాయికగా రష్మిక మందన పేరు మార్మోగిపోతోంది. ఇంకేం ఇంకేం కావాలే! అంటూ ఈ భామను అంతే ఇదిగో ఫాలో అవుతోంది యూత్. లేటెస్ట్ ఫోటోషూట్ లో ట్రెడిషనల్ లుక్ లో ఈ బ్యూటీ కవ్విస్తోంది. ఈ ఫోటో ప్రస్తుతం జోరుగా వైరల్ అయిపోతోంది. రష్మిక కెరీర్ గ్రాఫ్ పరిశీలిస్తే ఈ ఏడాది వరుసగా నాలుగు సినిమాల్లో నటించేస్తోంది. గీత గోవిందం హీరో దేవరకొండ సరసన డియర్ కామ్రేడ్ చిత్రీకరణ ఇప్పటికే మెజారిటీ పార్ట్ పూర్తయింది. కన్నడ సినిమాలు.. పొగరు యజమాన తెలుగు సినిమా భీష్మ సెట్స్ పై ఉన్నాయి. యజమాన పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

# ఆర్ఆర్ఆర్‌లో పరిణీతిచోప్రా



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్ రామ్ చరణ్ లు కలిసి నటిస్తున్న భారీ మల్టీస్టారర్ చిత్రం రెండవ షెడ్యూల్ తాజాగా ప్రారంభం అయ్యింది. మొదటి షెడ్యూల్ లో యాక్షన్ సీన్స్ ను చిత్రీకరించిన దర్శకుడు రాజమౌళి ప్రస్తుతం కూడా చరణ్ ఎన్టీఆర్ ల కాంబోలో కొన్ని యాక్షన్ సీన్స్ ను చిత్రీకరిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇదే సమయంలో ఈ చిత్రంలో హీరోయిన్ ఎంపిక విషయంపై స్పీడ్ గా చర్చలు జరుపుతున్నారట. వచ్చే నెల నుండి హీరోయిన్స్ తో చిత్రీకరణకు దర్శకుడు రాజమౌళి ప్లాన్ చేశాడట. ఇప్పటికే ఎంతో మంది పేర్లను పరిశీలించిన రాజమౌళి ఒక షార్ట్ లిస్ట్ తయారు చేశాడని ఆ షార్ట్ లిస్ట్ లో బాలీవుడ్ బ్యూటీ పరిణితి చోప్రా పేరుందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. డివివి ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థకు చెందిన వారు పరిణితి చోప్రాను సంప్రదించడం ఆమె రాజమౌళి సినిమా అనగానే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం రెండు జరిగిందని ప్రచారం జరుగుతుంది. బాలీవుడ్ లో పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన పరిణితి చోప్రా ఈమధ్య కాలంలో అక్కడ కాస్త సందడి తగ్గింది. కొత్త హీరోయిన్స్ రావడంతో ఈమెకు ఆఫర్లు తగ్గాయి. ఇలాంటి సమయంలో రాజమౌళి నుండి వచ్చిన ఆఫర్ కు వెంటనే ఓకే చెప్పిందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఒక హీరోయిన్ గా బాలీవుడ్ ముద్దుగుమ్మను ఎంపిక చేసిన రాజమౌళి మరో హీరోయిన్ గా సౌత్ బ్యూటీని ఎంపిక చేస్తే అభిమానులతో ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంది. అందుకే మరో హీరోయిన్ ను కూడా బాలీవుడ్ నుండే ఎంపిక చేస్తారనే టాక్ కూడా వస్తుంది. ఇక మూడవ ముద్దుగుమ్మగా ఒక హాలీవుడ్ నటిని ఎంపిక చేయబోతున్నారు. పరిణితి చోప్రా హీరోయిన్ గా ఎంపికయిన విషయంపై చిత్ర యూనిట్ సభ్యుల నుండి క్లారిటీ రావాల్సి ఉంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909